మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 310 | కర్నూలు | బుధవారం డిసెంబర్ 10 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను
శ్రీచక్ర
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

# రెవెన్యూ సేవలను మరింత సులభతరం

**రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు ఆటో మ్యుటేషన్ జరగాల్సిందే**
**2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి**
**రెవెన్యూ అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు**
**పాస్‌పోర్ట్ తరహా కార్యాలయాలను ఏర్పాటు చేస్తామన్న మంత్రి**

అమరావతి,డిసెంబర్9 (శ్రీచక్ర) రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయాలని ఆ శాఖ ఉన్నతాధి కారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు ఆటో మ్యుటేషన్ జరగాలని ఆయన పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలని ఆయన ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తోపాటు ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని ఈ సందర్భంగా వారికి సూచించారు. రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని వారికి తెలిపారు. ప్రతి నెలా రెవెన్యూ శాఖపై సమీక్ష నిర్వహిస్తానని వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తం అయ్యేలా వ్యవస్థను రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. గత పాలకులు చేసిన పాపాల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగు తున్నాయని మండిపడ్డారు. ఏడాదిన్నరగా వైసీపీ ప్రభుత్వ పాపాలు కడిగేందుకు కృషి చేస్తున్నందు వల్లే ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దోచుకునేందుకు గత పాలకులు అస్తవ్యస్తం చేసిన విధానాలు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తున్నాయని పేర్కొన్నారు. 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశామని వివరించారు. అవినీతి,అక్రమాలకు




తావులేకుండా పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం చంద్రబాబు సూచించారన్నారు. జాయింట్ కలెక్టర్లు లేని జిల్లాలకు వెంటనే వారిని నియమించాలని సీఎం ఆదేశించారని చెప్పారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పని చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. భూ సమస్యలన్నింటికీ ఇకపై జాయింట్ కలెక్టర్లదే బాధ్యత అని మంత్రి అనగాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 'జీరో ఎర్రర్ రెవన్యూ వ్యవస్థ' ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సచివాలయంలో రెవెన్యూశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి.. కీలక సూచనలు చేసినట్లు తెలిపారు. స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.10,169 కోట్ల ఆదాయం ఆర్జించడమే లక్ష్యమని సీఎం చెప్పారని మంత్రి తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్టు కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం ఆదేశించారన్నారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా.. అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తమయ్యే వ్యవస్థ తీసుకొస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చేసిన తప్పుల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగుతు న్నాయని విమర్శించారు. ' గత పాలకులు చేసిన




అస్తవ్యస్తవిధానాలు ఇప్పుడిప్పుడే ఓ కొలిక్కి వస్తున్నాయి. మొత్తం 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశాం. జేసీలు లేని జిల్లాలకు వెంటనే జేసీలను నియమించాలని సీఎం ఆదేశించారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. భూ సమస్యలన్నింటికీ ఇక జేసీలదే బాధ్యత చెప్పారు' అని అనగాని వెల్లడించారు. 22ఏ, ఫ్రీ హోల్డ్ సమస్యలు పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామని అనగాని పేర్కొన్నారు. భూ వివాద రహిత ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దేందుకు ప్రతి బుధవారం కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై గురువారం మంత్రి వర్గ ఉపసంఘం భేటీకానున్నట్లు తెలిపారు.

## భవానీ దీక్షలకు భారీగా ఏర్పాట్లు

**ఇంద్రకీలాద్రిని సందర్శించిన హోంమంత్రి**

విజయవాడ,డిసెంబర్9(శ్రీచక్ర) : విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చే భవానీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంగళవారం ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షా విరమణల ఏర్పాట్లను దేవస్థానం ఉన్నతాదికారులతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. డిసెంబర్ 11వ తేదీన భవానీ భక్తుల దీక్ష విరమణ ప్రారంభమవు తుందన్నారు. ఇవి 15వ తేదీ వరకు జరుగుతాయని వివరించారు. ఏడాది దాదాపు 6 లక్షల మందికి పైగా భవానీలు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ 9 కిలోమీటర్లు మేర గిరి ప్రదక్షిణ అనంతరం భవానీలు దుర్గమ్మ వారిని దర్శించుకుంటారని చెప్పారు. భవానీల రాక సందర్భంగా డిసెంబర్ 11 నుంచి 15వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై వీఐపీ, వీవీఐపీ దర్శనాలు రద్దు చేసినట్లు వెల్లడించారు.



## ఐటీ, మౌలిక సదుపాయాలకు మద్దతివ్వండి

**ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మను కోరిన లోకేష్**
**విజయవంతంగా సాగుతున్న లోకేష్ పర్యటన**

అమరావతి,డిసెంబర్9(శ్రీచక్ర) : మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్... ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు. ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్‌లు, ఆర్ అండ్ డి సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని కోరారు. స్కేలబుల్ స్యాన్ మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతో పాటు ఏపీలో ఎస్ఎంఈలు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 500ం




సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయని తెలిపారు. వీటిలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, రిటైల్, టెక్నాలజీలో పాటు ఫార్చ్యూన్ సహా 500 కంపెనీలు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రాల ద్వారా ఏఐ ఓప్స్, క్లౌడ్ నేటివ్ మానిటరింగ్‌లో ఆవిష్కరణలను ముందుకు తెస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ పేర్కొన్నారు.అంతకు ముందు అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్‌ను మంత్రి లోకేష్ కలిశారు. విశాఖనగరం ఐటీ, డేటా హబ్‌గా శరవేగంగా అభివ ృద్ధి చెందుతోందని.. ఆంధ్రప్రదేశ్‌లో సెలెస్టా క్యాపిటల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు. కంపెనీలకు ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమైన సమగ్ర ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. పరిశ్రమలకు నిరీ?త సమయంలో నేరుగా ప్రోత్సాహకాలను అందించేందుకు దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఎకౌంట్ విధానాన్ని ప్రారంభించనునట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు.

## జాతీయగీతం బెంగాల్‌కు పరిమితం కాదు..

**ప్రియాంకకు అమిత్‌షా కౌంటర్**



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) పశ్చిమబెంగాల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ప్రభుత్వం వందేమాతరంపై చర్చను చేపట్టిందంటూ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తిప్పికొట్టారు. జాతీయగీతం బెంగాల్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. జాతీయగీతాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. జాతీయగీతం 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యసభలో మంగళవారంనాడు జరిగిన చర్చలో అమిత్‌షా పాల్గొన్నారు.వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడంపై చర్చ ఎందుకని కొందరు సభ్యులు ప్రశ్నిస్తున్నారని, అయితే కాలంతో సంబంధం లేకుండా దేశప్రజల్లో వందేమాతరం ఎప్పటికీ స్ఫూర్తి నింపుతూనే ఉందని అమిత్‌షా అన్నారు. ఆ గేయానికి గతంలోనూ ఎంతో ఔన్నత్యం ఉందని, 2047లోనూ ఉంటుందని చెప్పారు. వందేమాతర గీతాన్ని ఎందుకు చర్చించాలని ప్రశ్నించే వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఎన్నికలకు ముడిపెట్టి వందేమాతరం కీర్తిని తక్కువచేసి చూపాలని కొందరు అనుకుంటున్నారని విమర్శించారు.వందేమాతరం గీతాన్ని రచించిన బంకిం బాబు బెంగాల్‌లో పుట్టడం నిజమని, కానీ వందేమాతర గీతం బెంగాల్‌కో, ఇండియాకో మాత్రమే పరిమితమైంది కాదని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భారతీయ వీరులు ప్రపంచంలో అజ్ఞాతంగా ఎక్కడ కలిసినా వందేమాతరం అని నినదించేవారని అన్నారు. నేటికీ మన సరిహద్దుల్లో దేశ అంతర్గత భద్రత కోసం ప్రాణత్యాగాలు చేస్తున్న మన బలగాల నోట నిరంతరం వందేమాతరం మారుమోగుతోందని అన్నారు. తరతరాలకు వందేమాతరం స్ఫూర్తినిస్తోందని, వందేమాతర గీతంపై ఉభయసభల్లోనూ చర్చ జరపడం వల్ల భవిష్యత్ తరాలవారు కూడా మన జాతీయగీతం ప్రాధాన్యత, కీర్తిని తెలుసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు.బుజ్జగింపు రాజకీయాల కోసం వందేమాతర గీతాన్ని కాంగ్రెస్ విడగొట్టి ఉండకపోతే దేశ విభజన జరిగి ఉండేది కాదని అమిత్‌షా విమర్శించారు. వందేమాతర గీతం 100 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు దేశంలో ఎమర్జెన్సీ విధించారని, దీంతో జాతీయగీతం కీర్తిని చాటేందుకు అవకాశం లేకుండా పోయిందని అన్నారు.

## ప్రయాణికుల సమస్యలపై ఆరాతీయండి

**ఉన్నతాధికారులకు కేంద్ర మంత్రి ఆదేశం**
**ఇండిగో సంక్షోభంపై మంత్రి రామ్మోహన్ దృష్టి**
**ఎయిర్‌పోర్టులకు ప్రత్యేక బృందాల తరలింపు**
**కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం**



న్యూఢిల్లీ,డిసెంబర్9(శ్రీచక్ర) : ఇండిగో విమాన సర్వీసుల్లో ఏర్పడిన అంతరాయం కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల కార్యకలాపాలపై 24 గంటల సమీక్షను ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, ప్రయాణికుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఉన్నతాధికారులను ప్రధాన విమానాశ్రయాలకు పంపినట్లు ఆయన వెల్లడించారు. ఈ విషయంపై రామ్మోహన్ నాయుడు 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. "డిసెంబర్ 3వ తేదీ నుంచి ఇండిగో కార్యకలాపాల్లో సమస్యలు మొదలైనప్పటి నుంచి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నాయి," అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిణామాలను "అసాధారణ పరిస్థితి"గా అభివరి?ంచిన ఆయన, ఉన్నతస్థాయిలో తక్షణ జోక్యం అవసరమని స్పష్టం చేశారు. ఇటీవల తమ మంత్రిత్వ శాఖ, డీజీసీఏ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎయిర్‌పోర్టులకు వెళ్లి తనిఖీలు చేయాలని, ప్రయాణికులతో మాట్లాడి వారి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, ఎయిర్‌లైన్ సిబ్బంది సేవలపై ఆరా తీయాలని సూచించారు. ప్రయాణికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో, గత కొన్ని రోజులుగా కార్యాచరణ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీంతో ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రధాన విమానాశ్రయాల్లో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ప్రయాణికులు సోషల్ మీడియాలో భారీ క్యూలు, చెక్-ఇన్ ప్రక్రియలో జాప్యం, విమానాల సమాచారంపై స్పష్టత లేకపోవడం వంటి సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి అధికారుల నివేదికలు అందిన తర్వాత, రానున్న 24 గంటల్లో మంత్రిత్వ శాఖ సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసే అవకాశం ఉంది. దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభంలో చిక్కుకుంది. సిబ్బంది కొరతతో సతమతం అవుతున్న ఇండిగో.. తీరుతో ప్రయాణికుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో ఇండిగో విమానాలు రద్దయ్యాయి.. అయితే.. కొన్ని విమానాలు మాత్రం ఆలస్యంగా నడుస్తున్నాయి.. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు గోవా, అహ్మదాబాద్‌లో సర్వీసులు రద్దయ్యాయి.. సాంకేతికలోపం, సిబ్బంది కొరతతో విమానసేవల్లో సమస్యలు మొదలయ్యాయి.. ఈ క్రమంలో ఇండిగో ఫ్లైట్స్ క్యాన్సిలేషన్స్ ఎఫెక్ట్ పెళ్లిళ్లు, శుభకార్యాలపై కూడా పడుతోంది.. ఓచోట కొత్త జంట వాళ్ల రిసెప్షన్‌కి వాళ్లే వెళ్లలేకపోతే.. మరోచోట పెళ్లికొడుకు ఎయిర్‌పోర్ట్‌లో ఇరుక్కుపోయాడు.. ఈ వారం ఇండిగో విమానాల రద్దు కారణంగా వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు,

# సంపాదకీయం

## రుణాల రద్దు ఎన్నాళ్లు... ఎన్నేళ్లు

ఈమధ్య కాలంలో బ్యాంకులు తరచుగా వార్తల్లోకొస్తున్నాయి. హెడ్‌లైన్స్‌గా మారుతున్నాయి. దానికి ముఖ్యమైన కారణం.. మొండి బకాయిలు. బ్యాంకింగ్ భాషలో ఎన్‌పీఏ.. నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ అంటారు. ఈ వారం లబ్ డబ్బులో ఎన్‌పీఏ గురించి తెలుసుకుందాం.బ్యాంకులు అనేక విధాలుగా లోన్లు ఇస్తూ ఉంటాయి. పెద్ద మొత్తంలో లోన్లు తీసుకుని అవి ఎగ్గొట్టి కొందరు, బకాయిలు తీర్చే స్థోమత లేక కొందరు... ఇలా చాలామంది బ్యాంకులకు మోత మోగిస్తున్నారు. వీటినే మొండి బకాయిలు అంటారు. అయితే రిజర్వు బ్యాంకు చెబుతున్న దాని ప్రకారం బ్యాంకులకు తామిచ్చిన రుణాలకు వాయిదాలు తిరిగి రాకపోతే వాటిని ఎన్‌పీఏ అంటారు. 2008 సెప్టెంబర్‌లో భారతదేశంలో మొండి బకాయిల విలువ రూ. 53,917 కోట్లు ఉండగా పది సంవత్సరాలకు.. అంటే 2018 నాటికి రూ. 8,40,958 కోట్లకు అమాంతం పెరిగిపోయింది.ఏకంగా ఎనిమిది లక్షల కోట్ల రూపాయలు. దేశంలోని 21 ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఇదీ పరిస్థితి. ఇంత డబ్బు ఉంటే దేశంలో ఉన్న రైతులకు చాలా వరకు రుణ మాఫీ చేసేయొచ్చు. తాగునీటికి కటకటా అంటున్న ప్రజలకు ప్రతి రోజూ మంచి నీరు సరఫరా చేయొచ్చు.సామాన్యుల ఊహకు కూడా అందనంత అప్పులు తీసుకుని వాటిని ఎగ్గొట్టేసి ఏ విదేశాలకో వెళ్లి సెటిల్ అయిపోతే బ్యాంకులు మాత్రం ఏం చేస్తాయి లెండి! ఎవరైనా ఏ లక్ష రూపాయలలో లోన్ తీసుకుని నిజంగానే డబ్బు లేక వాయిదాలు కట్టలేకపోతే వాళ్ల మీద మాత్రం బ్యాంకులు తమ ప్రతాపం చూపిస్తాయి!!బ్యాంకుల మొండి బకాయిలకు ముఖ్య కారణం పరిశ్రమలు. ఇంతకుముందు నేను చెప్పినట్టు కొంతమంది బడా పారిశ్రామికవేత్తలు బ్యాంకుల నుంచి లోన్లు తీసుకుని తుర్రుమన్నారు. ఇక స్టీల్ కంపెనీలు నష్టాల్లో ఉండడంతో వారి నుంచి కూడా తిరిగి ఆ డబ్బు రావట్లేదు. వ్యవసాయ రంగం, సేవల రంగం కూడా బ్యాంకులను మూడు చెరువుల నీళ్లు తాగిస్తున్నాయి.దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు కీలక నిర్ణయం తీసుకున్నాయి. గత అయిదున్నరేళ్లలో ఏకంగా రూ. 6.15 లక్షల కోట్ల మేర రుణాల్ని రైటాఫ్ చేశాయి. సాంకేతికంగా రద్దు చేశాయని చెప్పొచ్చు. ఈ మేరకు పార్లమెంటులో.. కేంద్ర మంత్రి పంకజ్ చౌధరి వెల్లడించారు. అయితే ఇది రుణమాఫీ కాదని.. బకాయిల వసూలు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.5 ఆర్థిక సంవత్సరాలు సహా ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ వరకు.. అంటే మొత్తంగా అయిదున్నర సంవత్సరాల్లో ప్రభుత్వ రంగ బ్యాంకులు లక్షల కోట్ల మేర రుణాల్ని సాంకేతికంగా రద్దు చేశాయి. అంటే లోన్ రైటాఫ్ చేశాయన్నమాట. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి ఈ విషయాల్ని పార్లమెంటులో వెల్లడించారు. ఏకంగా రూ. 6,15,647 కోట్లు లేదా రూ. 6.15 లక్షల కోట్ల రుణాల్ని రైటాఫ్ చేసినట్లు తెలిపారు. రుణాల రైటాఫ్ రుణ మాఫీ కిందికి రాదని.. ఇది ఆర్థిక పరమైన ప్రక్రియ మాత్రమేనని మంత్రి పేర్కొన్నారు.సాధారణంగా రైటాఫ్ అంటే.. ఆర్బీఐ మార్గదర్శకాలు, బ్యాంక్ బోర్డులు ఆమోదించిన విధానాల ప్రకారం.. నిరర్థక ఆస్తులుగా మారిన నాలుగేళ్లకు.. పూర్తి కేటాయింపులు చేసినటువంటి రుణాల్ని బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్ నుంచి తొలగించేందుకు ఇలా రైటాఫ్ చేస్తాయి. మరో సులభ భాషలో చెప్పాలంటే.. బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఏదైనా.. బకాయి ఉన్న లోన్‌ను తిరిగి వసూలు చేయడం దాదాపు అసాధ్యం అని నిర్ధరించినప్పుడు.. ఆ లోన్ మొత్తాన్ని తమ అకౌంటింగ్ పుస్తకాల నుంచి అధికారికంగా తొలగిస్తుంది.లోన్ రైటాఫ్ అంటే సదరు రుణ గ్రహీతకు మాఫీ ఇచ్చినట్లు కాదు. ఇప్పటికీ సదరు రుణ గ్రహీత తిరిగి చెల్లించాల్సిన బాధ్యత ఉంటుంది. బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్‌ను క్లియర్‌గా ఉంచుకునేందుకు.. మొండి బకాయిల భారం తగ్గించుకునేందుకు ఈ చర్య చేపడతాయని చెప్పొచ్చు. రైటాఫ్ చేసినప్పటికీ.. రుణ గ్రహీత క్రెడిట్ స్కోరుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఇది భవిష్యత్తులో వారికి లోన్లు అందకుండా అడ్డుకుంటుంది.ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి వెల్లడించారు. రైటాఫ్ చేసినప్పటికీ.. బ్యాంకులు రుణాల వసూలు ప్రక్రియ కొనసాగిస్తాయని.. ఇక్కడ రుణ వసూలు ట్రైబ్యునల్స్, నేషనల్ లా కంపెనీ ట్రైబ్యునల్ వంటి చట్టపర మార్గాల ద్వారా.. లోన్ రికవరీ ఏజెంట్ల ద్వారా ఆ మొత్తాన్ని రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తాయని పంకజ్ చౌధరి పేర్కొన్నారు. ఇక గత ఐదు సంవత్సరాలలో చూస్తే.. రైటాఫ్ చేసిన రుణాల నుంచి ప్రభుత్వ రంగ బ్యాంకులు కేవలం రూ. 1.65 లక్షల కోట్లను మాత్రమే రికవరీ చేసుకోగలిగాయి.పెద్ద మొత్తంలో లోన్ రైటాఫ్ చేసినప్పటికీ.. ప్రభుత్వ రంగ బ్యాంకుల ఆర్థిక పరిస్థితి మెరుగ్గానే ఉందని.. ఇటీవలి కాలంలో మరింత మెరుగైందని కేంద్ర మంత్రి వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రభుత్వ బ్యాంకులకు.. ప్రభుత్వం ఎలాంటి మూలధన సాయం అందించలేదని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆ బ్యాంకులు తమ మూధన అవసరాల్ని తీర్చుకునేందుకు మార్కెట్ సహా ఇతర వనరులపై ఆధారపడుతున్నాయన్నారు. ఈక్విటీ, బాండ్లను జారీ చేయడం ద్వారా ప్రభుత్వ బ్యాంకులు 2022-25 మధ్య కాలంలో రూ. 1.79 లక్షల కోట్లను సమీకరించినట్లు తెలిపారు. బ్యాంకింగ్ మోసాల్లో మోసగాళ్లు రూ. 3,588.22 కోట్లు కొల్లగొట్టగా.. రూ. 238 కోట్లు వసూలైనట్లు మంత్రి వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలో మొండి బకాయిలు 2.3 శాతం వరకు పెరిగే వీలున్నదని ప్రముఖ భారతీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా తాజాగా అంచనా వేసింది. నిజానికి బ్యాంకుల ఎన్‌పీఏలు గత కొన్నేండ్లుగా క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి.ఈ నేపథ్యంలోఇక్రాఅంచనా ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నదిప్పుడు. 2021 నుంచి 2025 వరకు ప్రభుత్వ రంగ బ్యాంకుల ఎన్‌పీఏలు9.11శాతంనుంచి2.58శాతానికి తగ్గుముఖంపట్టాయి.క్రమంలోమళ్లీబాగానే పెరగవచ్చని ఇక్రా అంటున్నది.ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంక్ రుణ వృద్ధి 10.7 శాతం నుంచి 11.5శాతానికి పెరగొచ్చని ఇక్రా అంచనా వేస్తున్నది.

## పిల్లల స్నేహ పూర్వక పథకంపై అవగాహన సదస్సు







కర్నూలు లీగల్, డిసెంబర్ 9 ( శ్రీ చక్ర ): కర్నూలు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కర్నూలులోని పాత కంట్రోల్ రూమ్ దగ్గర గల దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ లో పిల్లల స్నేహపూర్వక పథకం -2024పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సు ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల, వికలాంగులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ పథకం ద్వారా పిల్లల కోసం ప్రత్యేక న్యాయ సేవలు స్నేహపూర్వక వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. బలహీన వర్గాల పిల్లలకు ఉచిత న్యాయ సేవలు అందించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అనంతరం కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, పిల్లల హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి వివరించారు. వైద్య ఆరోగ్యశాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్లో పిల్లలందరికీ ఉచిత వైద్య పరీక్షలు జరిపి వారికి తగిన మందులు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, జిల్లా విద్యాధికారి శామ్యూల్ పౌల్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివ రావు, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, గవర్నమెంట్ అబ్జర్వేషన్ హోం సూపరింటెండెంట్ హుస్సేన్ భాష, లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, దామోదరం సంజీవయ్య మున్సిపల్ హై స్కూల్ హెడ్మాస్టర్ విజయనిర్మల, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మున్సిపల్ హై స్కూల్ హెడ్మాస్టర్ హుస్సేన్, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఎన్జీవో మౌనిక, పారా లీగల్ వాలంటీర్లు సుధారాణి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు శాపంగా మారిన "కిషన్ తపస్ యాప్ లో"సర్వర్ లేక ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు,











ఎమ్మిగనూరు, డిసెంబర్, 9 (శ్రీ చక్ర): కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల, పెద్దకడబూరు, మంత్రాలయం, కోసిగి, కౌతాళం మండలాల్లో అత్యధికంగా పత్తిని పండించినప్పటికీ గాను ప్రభుత్వ మద్దతు ధర సీసీఐకి అమ్ముకోలేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్నదాతలు ఆరగాలం కష్టపడి పండించిన పత్తికి కూటమి ప్రభుత్వం మద్దతు ధరను కేటాయించిన కూడా ఆయా గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల్లో "కిషన్ తపస్ యాప్ లో"ఎంట్రీ చేయడానికి పూర్తిగా సర్వార్ లేకపోవడంతో అన్నదాతలు ఆయా గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా కూడా ఫలితం లేకుండా పోయిందని అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వమేమో అన్నదాతలు పండించిన పత్తి పంటను సీసీఐకి అమ్ముకోండి అని ఉసురు మాటలు చెబుతుందే తప్ప అది ఎక్కడ కూడా ఆచరణకు నోచుకోలేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వమేమో రైతులకు చెప్పేది కొండంత అయితే చేసేది మాత్రం గోరంతా అని అన్నదాతలు, ప్రజాసంఘాల నాయకులు, రైతు కూలీ సంఘం నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటకు ప్రభుత్వం సరైన మద్దతు ధర ఇవ్వకుండా ఆ తపస్ యాప్ లు, ఈ తపాస్ యాప్ లు అంటూ అన్నదాతలను సీసీఐ కి అమ్ముకోకుండా మార్కెట్లో మధ్య దళారీలకు అమ్ముకునే విధంగా అటు కూటమి ప్రభుత్వం, ఇటు సీసీఐ అధికారులు కూడా వత్తాసు పలుకుతున్నారని అన్నదాతలు, మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పెద్దకడుబూరు మండలంలోని చాలా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్బికే కేంద్రాల చుట్టూ అన్నదాతలు కాళు అరిగేలా తిరిగినా కూడా ఫలితం లేకుండా పోయిందని అన్నదాతలు,మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని సిసిఐకి పత్తిని మద్దతు ధర వస్తుందని ఆశతో అమ్ముకోవడానికి శతవిధాల ప్రయత్నించిన కూడా ఆయా గ్రామాల్లో నిర్మించిన ఆర్ బి కే కేంద్రాల్లో ఉన్న వీఏఏల దగ్గరకి గత నెల రోజుల నుండి తిరిగినా కూడా కూటమి ప్రభుత్వం విధించిన "కిషన్ తపాస్ యాప్ ను" సర్వర్ లేక రైతులను చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, జిల్లా అధికారుల స్పందించి "కిషన్ తపస్ యాప్ ను" 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పలు గ్రామీణ ప్రాంత రైతులు, మహిళలు, రైతు కూలీ సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ప్రసూతి మరణాలను పూర్తిగా తగ్గించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, డిసెంబర్ 09 (శ్రీచక్ర): ప్రసూతి మరణాలను పూర్తిగా తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో వైద్య శాఖకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కీలక పనితీరు సూచికలు) పై వైద్యాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శాఖకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ అమలులో వంద శాతం పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో గర్భిణీ స్త్రీలకు అందించే యాంటీ-నేటల్ కేర్ (ఎఎన్‌సి) సేవలు తప్పనిసరిగా 100 శాతం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. ప్రతి గర్భిణీ స్త్రీని రిజిస్టర్ చేసి, నిర్ణీత కాలపట్టిక ప్రకారం సకాలంలో ఆరోగ్య పరీక్షలు, అవసరమైన రక్త పరీక్షలు, హీమోగ్లోబిన్ స్థాయి, బీపీ, బరువు, టీకాలు, పోషకాహారానికి సంబంధించిన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు..శిశు మరణాల శాతాన్ని కూడా పూర్తిగా తగ్గించాలని కలెక్టర్ ఆదేశించారు. అంటు వ్యాధుల వల్ల మరణాలను తగ్గించడం, సకాలంలో వైద్య సేవలు అందించడం కోసం వైద్యాధికారులు కృషి చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ ను ఆదేశించారు..విలేజ్ హెల్త్ ఉ వెల్నెస్ సెంటర్ లకు విద్యుత్, నీటి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీడిసిఎల్, డిపిఓ లను ఆదేశించారు..ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ నమోదు లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు...ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఫేషియల్ రికగ్నైజేషన్ కు సంబంధించి 100 శాతం అటెండెన్స్ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సిపిఓ భారతి, డిఎంహెచ్ఓ డా.భాస్కర్ రాజు, డిసిహెచ్ఎస్ డా. జఫ్రుల్లా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 3.06 కోట్లు



మంత్రాలయం, డిసెంబర్ 9,(శ్రీచక్ర ): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం నవంబర్ నెల నుంచి డిసెంబర్ నెల మొత్తం (21 రోజుల) హుండీ ఆదాయం రూ. 3,06,81,661లు సమకూరినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. బంగారం 23 గ్రాము లు, వెండి 490 గ్రాములను భక్తులు హుండీలో కానుకలుగా సమర్పించుకున్నారని, హుండీ లెక్కింపు ప్రక్రియ పూర్తి అయినట్లు శ్రీ మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు వెల్లడించారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం



మంత్రాలయం , డిసెంబర్ 9, (శ్రీచక్ర) : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం అని మంత్రాలయం టీడీపీ మండలాధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామి అన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాలు మేరకు మంగళవారం మండల కేంద్రమైన మంత్రాలయం లోని ప్రయివేట్ వసతి గృహంలో రచ్చుమర్రి గ్రామానికి చెందిన పింజారి చిన్న ఉసేనికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదలకు సీఎం సహాయనిధి వరంలాది అన్నారు. పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. అనంతరం టీడీపీ మండలాధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామికి చిన్న ఉసేని పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిన్న సుంకప్ప , ఏబు , వట్టెప్ప నరసింహ , , విద్యా కమిటీ చైర్మన్ సున్నం గురురాజ్ , రామయ్య , గోవిందు , వన్నూరు తదితరులు పాల్గొన్నారు

## ద్విచక్రవాహనాలు దొంగలించిన వ్యక్తి అరెస్టు

### 42 బైక్ లు స్వాధీనం: కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్





కర్నూలు, డిసెంబర్ 09 (శ్రీచక్ర ): జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న వ్యక్తిని కర్నూలు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు.గత 10 రోజుల కింద కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ ద్విచక్ర వాహనం కనబడకుండా పోవడంతో కర్నూలు 3వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేసిన కర్నూల్ పోలీసులు అనంతపురం జిల్లా కక్కలపల్లికి చెందిన పోతుల జాకబ్ (39) దొంగలించినట్లు గుర్తించారు. జాకబ్ ను విచారించగా మొత్తం 42 ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసినట్లు గుర్తించారు. 42 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ తెలిపారు. ఆసుపత్రిలో హాడావిడిగా ఉన్న వ్యక్తుల వాహనాలపై నిందితుడు జాకబ్ దృష్టి పెట్టి వారి వాహనాలు దొంగలించేవాడని కర్నూల్ డిఎస్పీ తెలిపారు.

## ఏపీఎస్డీసీఎల్ ఎం .డి డా.మనజీర్ జిలానిని కలిసిన ఏపీఎస్డీసీఎల్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

మంగళగిరి, డిసెంబర్ 9(శ్రీచక్ర): మంగళగిరిలోని ఐఎచ్సీ కార్పరేట్ బిల్డింగ్ లోని కమిషనరేట్ ఆఫ్ అగ్రికల్చర్ నందు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎం.డి గా బాధ్యతలు చేపట్టిన డా. మనజీర్ జిలాని సమూన్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి కలిసి బోకె అందజేశారు.



# నకిలీ మందులను అరికట్టాలి

## :జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరిపాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి







కర్నూలు , డిసెంబర్ 9 (శ్రీచక్ర): నకిలీ మందుల ను అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. మంగళవారం విజయవాడ నుండి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కర్నూలు , విశాఖపట్నం రీజనల్ లేబరేటరీలను మరియు 9 డిప్యూటీ డైరెక్టర్ మరియు ఏడి కార్యాలయాలను వర్చువల్ గా ప్రారంబించారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ నూతన భవనాలను, లేబరేటరీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా మందులను పరీక్షించి, అనవసర మందులు, నకిలీ మందులు నియంత్రించబడి, ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందుతాయని తెలియజేశారు. కర్నూలులో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సమీపంలో నూతనంగా రూ.2.78 కోట్ల వ్యయంతో నిర్మాణం చేసిన డిప్యూటీ డైరెక్టర్, డ్రగ్స్ కంట్రోల్ మరియు రీజనల్ లేబరేటరీ భవనాలను ఫిజికల్ గా జిల్లా కలెక్టర్, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఔషధ దుకాణాల యజమానులతో మాట్లాడుతూ... ఔషధ దుకాణాలలో నకిలీ మందులను, కాలం చెల్లిన మందులను అమ్మ రాదన్నారు..ప్రజలు యాంటీ బయాటిక్స్ ను అధిక మోతాదులో, వారి ఇష్టానుసారం దుకాణాల నుండి కొని వాడుతున్నారని, వీటిని అధిక మోతాదులో వాడడం వల్ల రోగనిరోధక శక్తి క్షీణించి, ఇతర రోగాల బారిన పడి చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ తెలిపారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేనిదే వాటిని అమ్మరాదని కలెక్టర్ దుకాణాల యజమానులను కోరారు. వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ ల ద్వారానే మందులనే ప్రజలకు అందించాలని కోరారు. మరి కొద్ది రోజుల్లో ఈ లేబరేటరీకి ఇంకా అత్యాధునిక పరికరాలు వస్తాయని తెలిపారు. ఇక్కడకు అన్ని జిల్లాల నుండి వచ్చే మందులను పరీక్షించి, నకిలీ మందులు, కాలం చెల్లిన మందు ల వివరాలు ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి అన్ని విధాల కృషి చేస్తూ ఉన్నదని, అందులో భాగంగా పేద ప్రజలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అయ్యే వైద్యం ను ఉచితముగా అందిస్తూ ఉందని తెలిపారు.. ప్రస్తుతం ప్రజలు ప్రతి అనారోగ్య సమస్యకు మందులు వాడుతున్నారని, దానిని తగ్గించుకోవాలని , ప్రకృతి పరంగా జబ్బును నయం చేసుకోవడం మంచిదని తెలిపారు. విదేశాలలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు కొనే అవకాశమే లేదని కానీ మన దగ్గర విచ్చలవిడిగా మందులు కొని వాడుతున్నారని దీనిని తగ్గించే చర్యలు తీసుకోవాలని ఔషధ దుకాణాల యజమానులను కోరారు. లాబరేటరీ ని ప్రారంభించిన అనంతరం పరికరాలను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. అవి ఏ విధంగా వినియోగిస్తారు , వాటి వల్ల ఉపయోగాలను టెక్నిషియన్లు , అధికారులు వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిఎంహెచ్వో భాస్కర్ , డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా , డిప్యూటీ డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ నాగ కిరణ్ కుమార్ , అసిస్టెంట్ డైరెక్టర్ హరిహర తేజ , డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న , సిబ్బంది మరియు ఔషధ దుకాణ యజమానులు పాల్గొన్నారు.

## మండల కేంద్రాలలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు ఉపయోగించుకోవాల:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, డిసెంబర్ 09 (శ్రీచక్ర ): ప్రతి సోమవారం మండల కేంద్రాలలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ప్రజలకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు అన్ని రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మండల రెవెన్యూ కార్యాలయాలలో ఉదయం 10.30గం నుండి మధ్యాహ్నం 1.30 గం వరకు ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎంతో దూరము నుండి ఎన్నో ఇబ్బందులు పడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పెద్దఎత్తున ప్రజలు వస్తున్నారని, ప్రతి సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో మరియు రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలలో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నందున ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను లిఖిత పూర్వకంగా తీసుకువెళ్లి అధికారులను కలవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఇతర శాఖల మండల స్థాయి అధికారులు అందరూ కలిసి పాల్గొంటారని, ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీనిఆన్లైన్ చేసి సంబంధిత శాఖకు పంపించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజల అర్జీలకు రసీదు ఇవ్వడం జరుగుతుందని, రసీదులో పొందుపరచబడిన విధంగా నిర్దేశిత గడువు లోపు ప్రజల సమస్యను సంబంధిత అధికారి పరిష్కరించడం జరుగుతుందని, కావున ప్రజలు మండల స్థాయి మరియు డివిజనల్ స్థాయిలో జరిగే ప్రజా సమస్యల ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## శ్రీ మఠంలో సినీ గాయకులు మనో



మంత్రాలయం , డిసెంబర్ 9 ,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం ప్రముఖ సినీ గాయకులు , డబ్బింగ్ ఆర్టిస్ట్ మనో సతీసమేతంగా మంగళవారం వచ్చారు. వీరికి మఠం సహాయ మేనేజర్ ఐపి నరసింహ స్వామి స్వాగతం పలికారు. వారు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని , పూజలు చేసిమంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరి వెంట వైసీపీ నాయకులు జనార్దన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

## భవిష్యత్ తరానికి స్ఫూర్తి కావాలి

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి రాయపాటి శైలజ





కర్నూలు, డిసెంబర్ 09 (శ్రీచక్ర): మహిళలు తమ ప్రతిభ, ఆత్మవిశ్వాసం, కృషితోనే సామాజికంగా, ఆర్థికంగా పైస్థాయికి ఎదగాలని, తద్వారా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సూర్యభవన్ దేవాలయం సమీపంలోని శక్తి సదన్ ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె వసతి గృహం లో ఉన్న మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అవసరమైన వారికి లీగల్ కౌన్సిలింగ్, సైకలాజికల్ సపోర్ట్ అందించాలని అధికారులకు సూచించారు. వసతి గృహం నిర్వహణ విధానం, రోజువారీ రికార్డులు, హాజరు పట్టికలు, మూమెంట్ రిజిస్టర్లు తదితరాలను సమీక్షించారు. సదుపాయాల పరిశీలన ? మౌలిక వసతులపై సూచనలు చేశారు. వంటగది, పడకగదులు, చేతి అల్లిక యూనిట్లు, కుట్టుమిషన్లు, శిక్షణ విభాగాలను పరిశీలించారు. మహిళా స్వశక్తీకరణలో భాగంగా ప్రభుత్వం జమ చేస్తున్న జన్?ధన్ ఖాతాలో నెలకు ?500 డిపాజిట్లు సరైన విధంగా చేరుతున్నాయో లేదో పరిశీలించి, ఖాతాల వివరాలు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ధైర్యం, విద్య, ఉపాధి ? మహిళల పురోగతికి మూలాధారాలు అన్నారు. ప్రభుత్వం మహిళల భద్రత, విద్య, ఉపాధి కోసం సమగ్ర చర్యలు తీసుకుంటోందని, మహిళలు ధైర్యంగా ఉండాలని, తమ ప్రతిభను నమ్ముకొని ముందుకు సాగాలని, స్వశక్తితో పైకి రావడమే వారి జీవిత విజయానికి పునాది అని తెలిపారు. శక్తి సదన్ ద్వారా చదివి, ఉద్యోగాలు సాధించిన మహిళలపై ప్రశంసలు కురిపించారు. వసతి గృహం నుంచే చదివి నలుగురు పోలీస్ శాఖలో, నలుగురు నర్సింగ్ రంగంలో, ఐసిడీఎస్ విభాగంలో ఉద్యోగాలు సాధించారని పేర్కొంటూ, వారు స్ఫూర్తిదాయక వ్యక్తులని అభివర్ణించారు. ప్రస్తుతం పలువురు యువతులు డీఎస్సీ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఎన్జీవో ప్రతినిధులు వసతి గృహానికి స్వంత భవనం కోసం స్థల కేటాయింపు అవసరమని విజ్ఞప్తి చేయగా, సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సానుకూల చర్యలు తీసుకుంటామని చైర్ పర్సన్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ శక్తి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి విజయరాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## న్యాయ అధికారులు మరియు పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం





కర్నూలు లీగల్, డిసెంబర్ 9 ( శ్రీ చక్ర ): జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి, పోక్సో కోర్టు అదనపు జిల్లా జడ్జి రాజేంద్ర ప్రసాద్ తో కలిసి స్థానిక మున్సిఫ్ కోర్టు హాల్ కర్నూల్ జుడిషియల్ అధికారులు మరియు పోలీస్ అధికారులతో జాతీయ లోక్ అదాలతో పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశానుసారంగా ట్రాఫిక్ రూల్స్ ను ఉల్లంఘించిన వారిపై ఉన్న పెండింగ్ ట్రాఫిక్ చలానాలను జాతీయ లోక్ అదాలత్ లో సెటిల్ చేసుకోవచ్చున్నారు. పోలీసులు కోర్టులోని పెండింగ్ కేసులు, ట్రాఫిక్ చలానా కేసులను జాతీయ లోక్ అదాలత్ లో సెటిల్ చేసుకోవాల్సిందిగా కోరారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జిలు సరోజనమ్మ, అనిల్ కుమార్, అనూష, అపర్ణ, కర్నూల్ టౌన్ డిఎస్పి బాబు ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, ఇన్స్పెక్టర్లు, యస్ఐ లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే కాటసాని రాం భూపాల్ రెడ్డి యువ నేత కాటసాని శివ నరసింహ రెడ్డి



కల్లూరు, డిసెంబర్ 9 (శ్రీచక్ర): యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన “యువత మేలుకో” కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. కర్నూలు నగరంలోని హ్యాంగౌట్ హోటల్ కే ఎస్ ఆర్ కన్వెన్షనల్ నందు యువత మేలుకో కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వంటి హామీలను

# హామీలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం. అధికారంలోకి రావడానికి సూపర్ సిక్స్ అనే అబద్ధపు హామీలిచి రాష్ట్ర ప్రజలను మోసం చేయడం జరిగింది. జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన వాలంటీర్లు ను మోసం చేసి ఎలక్షన్ల ముందర వాలంటిర్ లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 10వేల రూపాయలు ఇస్తామని చెప్పి వాలంటీర్ల వ్యవస్థను తొలగించింది ఈ కూటమి ప్రభుత్వం అని అన్నారు..ఉమ్మడి కర్నూలు జిల్లాలో 5వేలకు పైగా నిరుద్యోగ యువత ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దగ్గర దగ్గర రెండు సంవత్సరాలు కావస్తుంది. ఎటువంటి నిరుద్యోగ భృతి ఇవ్వని పరిస్థితి..కాటసాని రాంభూపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసు.. నియోజకవర్గంలో ఏ రైతుకు అన్యాయం జరకుండా అధికార్లతోనూ, మంత్రులతో మాట్లాడి నియోజకవర్గం లో ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధి కి కృషి చేశాను.. కూటమిలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేక ఉల్లి,







మామిడి, వేరుశనిగ వంటి పంటలు రోడ్డుపై పోసే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం ఏ రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. కాటసాని రాంబుపాల్ రెడ్డి నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్లను మొదలుకొని అధికారులను పిలిపించి, రైతులకు పనులు చేయించారన్నారు.. నన్నూరు నుంచి నాగలాపురం వరకు రోడ్లు హుసేనాపురం నుంచి గడివేముల వరకు రోడ్లు వేయించామన్నారు..మేము చేసిన పనులకు మీరు భూమి పూజలు చేస్తున్నారు..రైతుల నుంచి మొక్కజొన్న పంటను 2300 ఇచ్చి కొనే పరిస్థితులలో కూటమి ప్రభుత్వం లేదన్నారు.మా పార్టీ మీద, మా నాయకుల మీద అబండాలు వేయడం సిగ్గుచేటన్నారు. 42వేల మెజారిటీతో గెలిచిన నేతను నేను నాపై మాట్లాడే అర్హత కూటమి నాయకులకు లేదుఇండిపెండెంటుగా పోటీ చేసి చూడండి నా సత్తా ఏంటో మీకు తెలుస్తుందన్నారు. మందు తాగేవాళ్ళే మీ ప్రభుత్వాన్ని తిట్టే పరిస్థితికి వచ్చిందన్నారు. బెల్టు షాపులను గ్రామాల్లో ఏర్పాటు చేసి అమ్మేదాకా వచ్చారు కూటమి ప్రభుత్వ లీడర్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య , డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు,కర్నూలు జిల్లా, నియోజకవర్గ,మండల స్థాయి యువజన విభాగం అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ షేక్ మహబూబ్ వలి సారధ్యంలోమార్కాపురం డిసెంబర్ 9 శ్రీ చక్రమార్కాపురం శ్రీమతి సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా ఆదేశాల మేరకు. ఈరోజు మార్కాపురం పట్టణంలో గడియారం స్తంభం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శ్రీమతి సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు సోనియా గాంధీ గారి జన్మదిన శుభ సందర్భంగా కేక్ కట్ చేసి సోనియా గాంధర జన్మదిన వేడుక నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా, షేక్ ఖాసిం, షేక్ ఇమ్రాన్ , యూత్ లీడర్ షేక్ అల్తాఫ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలుఅభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## భారత వాయుసేన నందు అగ్నివీర్ వాయు ఉద్యోగానికి ఎంపికైన నేతాజీ ఇన్స్టిట్యూట్ విద్యార్థి



మార్కాపురం డిసెంబర్ 9 శ్రీ చక్రమార్కాపురం భారత వాయు సేన వారు మంగళవారం విడుదల చేసిన అగ్నివీర్ వాయు ఉద్యోగాల తుది ఫలితాలలో మార్కాపురం పట్టణం లోని నేతాజీ ఇన్స్టిట్యూట్ అఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ( ఔఎ అఇ ) నందు శిక్షణ పొందిన పుచ్చ కాయల వెంకట శివ నాగ రాజు( రోల్ నంబర్ : 260898 9118 ) అగ్నివీర్ వాయు ఉద్యోగానికి ఎంపికైనట్లు సంస్థ గౌరవ సలహా దారులు కాశిరెడ్డి తెలిపారు. ఉద్యోగానికి ఎంపికైన నాగరాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10 వ స్థానం లో , ఆల్ ఇండియా లెవెల్లో 247 స్థానం లో ఎంపిక కావడం గమనార్హం.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన నాగరాజుకు ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం తారకబ్రహ్మం, శేషు, గౌతమ్, ఫణికుమార్, ఫణింద్ర రెడ్డి,వీరభద్రారెడ్డి,రమణారెడ్డి,రాజశేఖర్, అభినందనలు తెలిపారు.

## కొండేపల్లి మాల్యవంతునిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



మార్కాపురం డిసెంబర్ 9 శ్రీ చక్ర మార్కాపురం మండలంలో కొండేపల్లి, మాల్యవంతునిపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది× కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయి మాట్లాడుతూ మొక్కజొన్న, పొగాకు వేసుకున్న రైతులు కచ్చితంగా అగ్రిమెంట్ తీసుకోవాలని . ఏ కంపెనీలనుంచి తీసుకుంటున్నారా ఆ కంపెనీ నుంచి కచ్చితంగా అగ్రిమెంట్ తీసుకోవా లని చెప్పారు . అదేవిధంగా కొర్ర పంటను పరిశీలించి కొర్రలో కాండం తొలుచు పురుగు గమనించడం జరిగింది. ఈ పురుగు కాండాన్ని తొలచటం వలన మొక్కలు సరిగా ఎదగక చనిపోతాయి. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరానికి 8 కిలోలు చొప్పున నీటి తడి ముందు వేసినచో మంచి ఫలితం ఉంటుంది లేదా థయోడికార్బ్ 1 గ్రా. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 18.5% ఎస్.సి. 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయి , గ్రామ వ్యవసాయ సహాయకులు తిరుమల రావు, నాగవేణి మరి రైతులు పాల్గొన్నారు.

## ఎర్రగుడిలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు





కొలిమిగుండ్ల, సెసెంబర్ 9(శ్రీచక్ర): తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధార్మిక వ్యాప్తి కోసం నిరంతరం నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా కొలిమిగుండ్ల మండలం, ఎర్రగుడి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు మంగళవారం నుండి ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా ప్రతిరోజు ధర్మ ప్రచారకులు నిత్యతృప్త దాస్ చే శ్రీమద్రామాయణము, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం ఉదయం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు, శనివారం భజన కార్యక్రమంతో ముగియనున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుండం బాల సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, మద్దిలేటి అర్చకులు వరకుమార శర్మ, లలితమ్మ, మద్దిలేటి, కాతా గోపాల్ రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో 60 వేల సంతకాలు సేకరణ

### వైసీపీ కోఆర్డినేటర్ సూర్య ప్రకాష్ - నేడు జిల్లా పార్టీ కార్యాలయానికి తరలింపు



రామచంద్రపురం, డిసెంబర్ 9( శ్రీచక్ర)వైయస్సార్సీపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గం నుండి 60, వేల సంతకాలు సేకరించినట్లు రామచంద్రపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ తెలియజేశారు. ఈమేరకు మంగళవారం ఆయన ఈవిషయాన్ని ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈసందర్బంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానుల సహకారంతో విజయవంతంగా పూర్తి ఈ సంతకాల సేకరణ చేయడం జరిగిందని పేర్కొన్నారు. సేకరించిన సంతకాల పత్రాలను జిల్లా కార్యాలయానికి బుధవారం ద్రాక్షారామం బోసు బొమ్మ సెంటర్ నుండి ప్రత్యేక వాహనంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యాలయానికి తరలించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు.కావున ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగ అధ్యక్షులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోఆర్డినేటర్ సూర్య ప్రకాష్ ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## రామచంద్రపురంలో డివిజన్ లెవెల్ ఉపాధ్యాయ ఆటల పోటీలు.మండల విద్యాశాఖ అధికారి వీర్రాఘవరెడ్డి.



రామచంద్రపురం, డిసెంబర్ 9(శ్రీచక్ర)ఈనెల 13 , 14వ తేదీల్లో రెండు రోజులపాటు రామచంద్రపురం డివిజన్లో ఉపాధ్యాయుల ఆటలు పోటీలు జరగనున్నట్లు రామచంద్రపురం ఎంఈఓ తాడి వీర రాఘవరెడ్డి పేర్కొన్నారు.రామచంద్రపురం ఉప విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు రామచంద్రపురం ఎంఈఓ తాడి వీర్రాఘవ రెడ్డి అధ్యక్షతన రామచంద్రపురం డివిజన్ లెవెల్ సమావేశం మంగళవారం రామచంద్రపురం గవర్నమెంట్ హైస్కూల్ నందు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ వీర్రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 13, 14 వ తేదీల్లో డివిజన్ స్థాయి ఉపాధ్యాయ ఆటల పోటీలు పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ రామచంద్రపురం గవర్నమెంట్ హై స్కూల్ గ్రౌండ్ నందు జరుగుతాయని తెలియజేశారు. రామచంద్రపురం ,కే.గంగవరం, రాయవరం,మండపేట,కపిలేశ్వరపురం మండలాల నుండి ఎంపికైన ఊధ్యాయులు ఇందులో పాల్గొంటారని డివిజన్ ఇంచార్జి ఆని శ్రీనివాస్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కె.గంగవరం, రాయవరం, మండపేట ఎంఈఓ లు,రామచంద్రపురం మండల ఇంచార్జ్ సిహెచ్.లక్ష్మి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘ సెక్రటరీ ఎవివి సత్యనారాయణ, ఐదు మండలాల ఇంచార్జ్ లు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ ను కలిసిన రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సత్యవతి



రామచంద్రపురం, డిసెంబర్ 9 (శ్రీచక్ర)రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రామచంద్రపురం పట్టణంలోని 2,4 బూత్ లకు సత్యవతిని పరిశీలకులుగా పార్టీ అధిష్టానం నియమించిన నేపథ్యంలో మంగళవారం ఆయా బూత్ లో ఉన్న పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుసుకొని అక్కడ సంగతులను , పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విషయమై చర్చించారు. అనంతరం మంత్రి సుభాష్ ను మర్యాదపూర్వంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా, పార్టీను మరింత పటిష్టం చేసేలా కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, స్థానిక నాయకులు గడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ నిర్మాణానికి తిరుపతి ఎంపీ నిధులు మంజూరు...,

### ఎంపీ,ఎమ్మెల్సీ లకు ధన్యవాద ములు తెలిపిన సంపత్ కుమార్ రెడ్డి...,



కోట : డిసెంబర్ 9 (శ్రీ చక్ర ) కోట,వాకాడు, చిట్టమూరు మండలాలకు ప్రధాన అనుసంధాన కేంద్రంగా ఉన్న కోట క్రాస్ రోడ్ వద్ద బస్ షెల్టర్ నిర్మాణానికి తిరుపతి ఎంపీ మద్దిల.గురుమూర్తి రూ.5 లక్షల తన కోటా కింద నిధులు మంజూరు చేశారు.గతంలో రోడ్డు విస్తరణలో భాగంగా బస్ షెల్టర్‌ను తొలగించారు.దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. తొలగించిన బస్ షెల్టర్ తిరిగి నిర్మించేందుకు చర్యలు తీసుకోకపోవడంతో రోడ్డు మీదే నిలబడి గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి, మూడు మండలాలకు వెళ్లే కూడలి కావడంతో ఎప్పుడూ రద్దీ ఎక్కువగా ఉంటుందని సమస్య తీవ్రతను స్థానిక ప్రజలు, నాయకుల ద్వారా తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ మేరిగ మురళి బస్ షెల్టర్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తికి విజ్ఞప్తి చేశారు.దీనిపై తిరుపతి ఎంపీ వెంటనే స్పందించారు.ఈ మేరకు నిధులు కేటాయిస్తున్నట్లు అధికారిక ఉత్తర్వులు కూడా జారీ చేయబడ్డాయి.బస్ షెల్టర్ నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తిచేయాలని ఎంపీ గురుమూర్తి సంబంధిత అధికారులకు ఆదేశించారు.దీనితో కోట వైసీపీ మండల అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి ఎంపీ గురుమూర్తి,ఎమ్మెల్సీ మేరిగ. మురళి లకు ధన్యవాదములు తెలిపారు.

## హెల్మెట్ తప్పనిసరి ప్రాణం అమూల్యం : శ్రీసిటీ డి ఎస్ పి బీవీ శ్రీనివాసులు.



శ్రీసిటీ,డిసెంబర్ 09(శ్రీచక్ర):ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని శ్రీసిటీ డీఎస్పీ బీవీ శ్రీనివాసులు సూచించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు,నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ ప్రాణాలను రక్షించే కవచమని, దానిని ఒక అభిరుచి కాకుండా బాధ్యతగా తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.వాహనం నడపడం ఒక హక్కు అయితే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఒక బాధ్యత అని చెప్పారు.దీనికి తోడు వాహనదారులు లైసెన్స్,ఆర్ సి,ఇన్సూరెన్స్,పియూసి పత్రాలు కలిగి ఉండటం,ఎక్కువ మంది ద్విచక్రవాహనంపై ప్రయాణించకపోవడం వంటి నియమాల్ని ఖచ్చితంగా పాటించాలని సూచించారు.ప్రజల భద్రత కోసం పోలీసులు చేస్తున్న చర్యలను అందరూ అర్థం చేసుకుని సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో,ఎస్ ఐ ప్రియాంక, ఎస్ ఐ అరుణ్ కుమార్ రెడ్డి పాల్గొని రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన పెంచేలా పిలుపునిచ్చారు.

## హత్య కేసును ఛేదించిన వరదయ్యపాలెం పోలీసులు



వరదయ్యపాలెం,డిసెంబర్09(శ్రీచక్ర): హత్యకు గురైన హరి,అదే గ్రామానికి చెందిన మరో ఇద్దరు యువకుల మధ్య జరిగిన గొడవలో కక్ష పెంచుకున్న అతని స్నేహితులు పక్క రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరితో కలిసి హత్యకు పాల్పడ్డారని పోలీసుల విచారణలో తేలిందని సత్యవేడు సీఐ మురళి ఓ ప్రకటనలో తెలిపారు.నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన రాయి,ఇనుప కడ్డీ తో పాటు సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## పాఠశాల కు ఫర్నిచర్ అందచేత...



జీలుగుమిల్లి డిసెంబర్ 09 (శ్రీ చక్ర)మండలం లోని ములగలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 40 సంవత్సరాల క్రితం చదివిన పూర్వ విద్యార్థులు పలువురు పాఠశాల కు ఐడిబిఐ బ్యాంక్ వారి సౌజన్యంతో కంప్యూటర్,కలర్ ప్రింటర్, కంప్యూటర్ టేబుల్స్,కుర్చీలు, సౌండ్ సిస్టమ్, బీరువా సుమారు 2 లక్షల విలువైన ఫర్నిచర్ ను అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తెలిపారు. 40 సంవత్సరాల క్రితం పాఠశాలలో చదివి పాఠశాల కు సామాజిక బాధ్యత తో ఫర్నిచర్ అందించడం అభినందించ దగ్గ విషయమని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అల్లాడి రాజు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐడిబిఐ రీజనల్ మేనేజర్ జి ఎం కణ్వ దబ్ దాస్,పూర్వ విద్యార్థులు సూర్య సంస్థల అధినేత, శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం ఐడిబిఐ మేనేజర్ సునీల్ కుమార్, రామక్రిష్ణ,నాగరాజు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## మళ్లీ రాజకీయాల్లోకి జయప్రద...

విజయవాడ, డిసెంబర్ 9, సినీనటి జయసుధ తిరిగి రాజకీయాల్లోకి వస్తారన్న ప్రచారం జరుగుతుంది. జయసుధ గత కొంత కాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. కానీ జయసుధ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి వస్తారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. గతంలో సికింద్రాబాద్ శాసనసభ్యురాలిగా జయసుధ పనిచేశారు. నాడు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యురాలిగా ఉన్నారు. గతంలో కాంగ్రెస్ శాసనసభ్యురాలిగా ఐదేళ్ల పాటు కొనసాగారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి నియోజకవర్గానికి పెద్ద యెత్తున్ నిధులు తెచ్చుకున్నారు. అప్పట్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జయసుధకు కాంగ్రెస్ సీటు దక్కింది. ఎమ్మెల్యేగా కూడా గెలిచారు. ఐదేళ్ల పాటు కాంగ్రెస్ లో కొనసాగిన జయసుధ తర్వాత ఏ పార్టీలోనూ చేరలేదు. కాంగ్రెస్, వైసీపీ, బీజేపీలో చేరిన జయసుధ ఇప్పుడు ఏ పార్టీలో చేరనున్నారన్నది మాత్రం తెలియరాలేదు.తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా టాలివుడ్ లో స్థిరపడ్డారు. అయితే ఆమె ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోవడంతో పాటు వైఎస్ మరణం తర్వాత జయసుధ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. అయితే కొంత కాలం క్రితం తెలంగాణకు చెందిన ఓ నిర్మాతతో కలిసి జయసుధ బీజేపీ నేత కిషన్‌రెడ్డిని కలిసినప్పుడు ఆమె బీజేపీ లో చేరతారని ప్రచారం జరిగింది. బీజేపీ కండువా కప్పుకున్నారు. బీజేపీలో చేరకి సికింద్రాబాద్ లేదా ముషీరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థిగా జయసుధ పోటీ చేసే అవకాశం ఉందని అప్పట్లో పెద్దయెత్తున ప్రచారం జరిగింది. కానీ అవేమీ కార్యరూపం దాల్చలేదు. తర్వాత వైసీపీలో చేరారు. కండువా కప్పుకున్నారు. తర్వాత ఆ పార్టీకి కూడా దూరంగానే ఉన్నారు. రాజకీయాలకు స్వస్తిచెప్పి సినిమాల్లో బిజీగా మారారు. కానీ తాజాగాఆమె తిరిగి రాజకీయాల్లోకి వస్తారని, అదీ ఏపీ నుంచి రాజకీయాల్లోకి వస్తారని చెబుతున్నారు.సహజనటి జయసుధ సొంత గ్రామం కృష్ణా జిల్లాలోనే ఉంది. అందుకే జయసుధ ఏపీ రాజకీయాల పట్ల ఆసక్తి చూపుతున్నారంటున్నారు. కానీ జయసుధ మాత్రం తాను రాజకీయాల్లోకి వచ్చే విషయాన్ని కొట్టిపారేయడం లేదు. తనను రాజకీయాలలోకి ఎవరైనా ఆహ్వానిస్తే వస్తానని ఆమె తాజాగా మీడియాకు చెప్పడం విశేషం. తనకు కూడా రాజకీయాల పట్ల ఆసక్తి ఉందని, అయితే ఏ పార్టీలో చేరేదీ తాను చెప్పలేనని జయసుధ అన్నారు. రాజకీయాల్లోకి రావాలని కోరితే వస్తానని జయసుధ అనడంతో ఆమె ఏ పార్టీలో చేరతారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై విమర్శలు చేశారు. పవన్ కొబ్బరి తోటలు ఎండిపోవడానికి, తెలంగాణ దిష్టి వ్యాఖ్యలను తప్పుపట్టారు. అదే సమయంలో ఎక్కడా మతమార్పిడులు జరగడం లేదని చెప్పడంతో జయసుధ చూపు వైసీపీ వైపు ఉందా? లేక టీడీపీ లో చేరతారా? అన్నది మాత్రం సస్పెన్స్ గానే ఉంది.



## కొండగుడి పండగకు పోటెత్తిన భక్తులు

విశాఖపట్నం,పాతపట్నం కొండగుడి పండగకు భక్తులు పొటెత్తారు. ఏటా జరిగే కొండగుడి పండగకు పలు ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తుంటా రు. పాత పోస్టాఫీస్ వద్ద గల కొండ గుడి పై కొలువుదీరి కులమతాలతో సంబంధం లేకుండా భక్తులంతా కొలిచే తల్లి అమలోద్భవి విశాఖ పురి మేరిమాత. మేరీ మాత పుణ్యక్షేత్రం విశాఖపురికి ప్రత్యేక ఆభరణం. దీనినే కొండగుడిగా భక్తులు పిలుచుకుంటారు. మేరిమాత ఉత్సవం పురస్క రించుకొని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు.వాయిస్ ... ఏటా డిసెంబరు 8వ తేదీ కొండపై ఉత్సవ సందడి కనువిందు చేస్తుంది. నవంబరు 29వ తేదీన ఇందుకు శ్రీకారం చుట్టి తొమ్మిది రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. చివరి రోజు అమలోద్భవి పండుగ ప్రత్యేకం. 155 ఏళ్ల చరిత్ర కలిగిన రోస్లైన్స్ అమలోద్భవి మాత దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి విశ్వాసకులుక్యూకడతారు. కులమతలాలకుఅతీతంగా క్రైస్తవులు, హిందువు లు, ముస్లింలు, ఇతర వర్గాలు మేరీమాత దర్శనం చేసుకుని ఆశీర్వాదం పొందుతారు. రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు తలనీ లాలు, మొక్కుబడులు సమర్పించుకుంటారు. ఈ సారి కూడా అధిక సంఖ్యలో తరలిరావడంతో కొండగుడి వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు

### మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు లేకుంటే కఠిన చర్యలు కాకినాడ జాయింట్ కలెక్టర్ భరత్









కాజులూరు, డిసెంబర్ 9 (శ్రీచక్ర)ప్రస్తుత సీజన్ లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని, మద్దతు ధర కంటే తక్కువ ధరకు ఎవరైనా కోనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఖరీఫ్ సీజన్‌లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ తో సంయుక్తంగా పల్లిపాలెంధాన్యంకొనుగోలు కేంద్రం ను సందర్శించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ భరత్ రైతులకు కనీస మద్ధతు ధర అందేలా, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగుతున్నదని గుర్తించారు.పొలాల్లోకి తరలి వచ్చిన అధికారుల బృందం కొనుగోలు కేంద్రాల్లో తేమ పరీక్షలు, తూకం యంత్రాల పనితీరు, గన్నీ సంచుల లభ్యత వంటి అంశాలను సమీక్షించింది. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రోజువారీగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతు సేవ కేంద్రాల ద్వారాకొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయడానికి అవసరమైన వాహనాల ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. చెల్లింపులు ఆలస్యం కాకుండా రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.రైతులు మాత్రం తేమ శాతం పరీక్షలో సాంకేతిక సమస్యలు, కొనుగోలు వేగం మందగింపు, సంచుల కొరత వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.ధాన్యం కొనుగోలు సీజన్ కీలక దశలోకి ప్రవేశించడంతో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కేంద్రాలపై మంగళవారం జరిగిన పర్యవేక్షణ మరింత బలపరచనున్నట్లు తెలుస్తోంది .స్థానిక రైతులు జాయింట్ కలెక్టర్ భరత్ కు ధాన్యం కుచ్చు బహుమతిగా ఇవ్వగా జాయింట్ కలెక్టర్ భరత్ క్షుణ్ణంగా పరిశీలించి రైతులను అభినందించారు .కరప ఎండి బాబురావు, మండల వ్యవసాయ అధికారి వి.అశోక్, తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ ,ఎంపీడీవో జె.రాంబాబు, గ్రామ రెవెన్యూ అధికారులు రాధాకృష్ణ ,సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు ,సహకార సంఘాల అధ్యక్షుడు నరసింహామూర్తి ,పంచాయతీ కార్యదర్శి చాందిని తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా కోసం సంతకాల సేకరణ, పోస్ట్ కార్డుల ఉద్యమం

### రామచంద్రపురం అఖిలపక్ష జేఏసీ.





రామచంద్రపురం,డిసెంబర్ 9( శ్రీచక్ర)కాకినాడ జిల్లాతోనే రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం ఉనికి ఆధారపడి ఉందని ద్రాక్షారామ స్థానిక బోస్ బొమ్మ సెంటర్ వద్ద రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జేఏసీ మంగళవారం సంతకాల సేకరణ, పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నిర్వహించింది.రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల న్యాయబద్ధమైన, దీర్ఘకాలిక డిమాండ్‌ను కూటమి ప్రభుత్వం బహిరంగంగా నిర్లక్ష్యం చేస్తోందని జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బత్తుల సిద్ధూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆశలను ఆవిరి చేసిన గత ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇక నేటి మంత్రి, ఎమ్మెల్యే సహా అధికార కుర్చీల కోసం ప్రజల ప్రయోజనాలను బలిచేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.గత ఐదు నెలలుగా అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన నిరంతర ఉద్యమాలు, 52 గ్రామ పంచాయతీలు, రెండు మండల ప్రజా పరిషత్లు రామచంద్రపురం మున్సిపాలిటీ చేసిన ఏకగ్రీవ తీర్మానాలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అవమానకరమని జేఏసీ నాయకులు ఈసందర్భంగా విమర్శించారు.ప్రత్యేకంగా, అధికారంలో ఉన్న మంత్రి వాసంశెట్టి సుభాష్ కాకినాడ జిల్లా విషయంపై సుముఖత చూపకపోవడం దురదృష్టకరమని, ఇది ప్రజలంతా ఆలోచించవలసిన విషయం అని పేర్కొన్నారు.రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపకపోవడం వల్ల రామచంద్రపురం, కే.గంగవరం మండలాలు దిక్కులేనివిగా మిగిలిపోతాయని జేఏసీ హెచ్చరించింది. రామచంద్రపురం ఆర్డీవో పరిధిలో ఈ రెండు మండలాలే ఉండ వున్నాయని దీంతో రెవెన్యూ డివిజన్ నిర్వహణ క్లిష్టమౌతోందని, క్రమంగా రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అదృశ్యం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేసింది.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రామచంద్రపురం, కాకినాడ జిల్లా విలీనం ప్రకటించాలని జేఏసీ డిమాండ్ చేసింది.అలా చేయకపోతే రాబోయే మున్సిపల్ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనతా తీర్పు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతుందని నాయకులు హెచ్చరించారు.రెవిన్యూ డివిజన్ కోసం పోరాటం చేయడం కన్నా, నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలన్న డిమాండ్ సరైంది కాక సమగ్ర ప్రయోజనకరమని జేఏసీ నేతలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో కలిపితే, జిల్లా కేంద్రమైన కాకినాడ ప్రజలకు మరింత చేరువవడమే కాక, రామచంద్రపురం డివిజన్ కూడా స్థిరంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలంతా కాకినాడ జిల్లా కావాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు ముప్పనపల్లి గణేష్, ఆళ్ల సుబ్రహ్మణ్యం, ఆళ్ళ బుజ్జి, నల్లా బుచ్చిరాజు,వీరు బండి, దుళ్ళ కొండ, రామచంద్రపురం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు ఆకుల కొండ, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, కొత్తపల్లి రామారావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మోర్త దొరబాబు, పీ.డీ.ఎస్.యు నాయకులు కరుపోతు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు చుట్టూ ఓఆర్ఆర్

కర్నూలు, డిసెంబర్ 9,ర్నూలు నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. భారీ వాహనాలు, బస్సులు నగరంలోకి రాకుండా బైపాస్ రోడ్డు మీదుగా మళ్లించేందుకు 17 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు ప్లాన్ చేస్తున్నారు. దీనివల్ల కూడళ్ల వద్ద ఇబ్బందులు తగ్గి, ప్రయాణం సులభతరం అవుతుందని అధికారులు ఆశిస్తున్నారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఈ కర్నూలు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అవసరమైన చోట్ల రింగ్ రోడ్డును ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు అధికారులు నివేదికలు సిద్ధం చేసే పనిలో ఉన్నారు. కర్నూలులో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. ముఖ్యంగా కూడళ్ల వద్ద వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. భారీ వాహనాలు, బస్సులు నగరంలోకి ప్రవేశించకుండా మళ్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బస్సులు, భారీ వాహనాలు నగరంలోకి రాకుండా నేరుగా బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లేలా రింగ్ రోడ్డు ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రణాళికతో కూడళ్ల వద్ద వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని భావిస్తున్నారు. ఇప్పటికే నగరపాలక సంస్థ, ఆర్అండ్‌బీ అధికారులు రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ పనులు పూర్తయితే, నగరంలో ట్రాఫిక్ సమస్యలు కొంతవరకు తగ్గుతాయని అధికారులు తెలిపారు.కర్నూలు నగరం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని.. అధికారులు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం, 200 అడుగుల వెడల్పుతో 17 కిలోమీటర్ల మేర ఈ రింగ్ రోడ్డును నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాన్ని నగరపాలక, ఆర్అండ్‌బీ అధికారులు ఇప్పటికే పరిశీలించారు. మూడు నెలల్లో డీపీఆర్ తయారు చేయాలని భావిస్తున్నారు. ఈ ప్రతిపాదిత రింగ్ రోడ్డు నిర్మాణానికి గల ముఖ్య కారణం, నగరంలో పెరుగుతున్న వాహనాల రద్దీని తగ్గించడం. భవిష్యత్తులో కర్నూలు నగరం మరింత అభివృద్ధి చెందుతుందని, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని అధికారులు భావిస్తున్నారు.ఈ రింగ్ రోడ్డు వల్ల నగరంలోకి ప్రవేశించే వాహనాలు నేరుగా తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుంది. దీనివల్ల నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ భారం తగ్గుతుంది. ప్రస్తుతం, రింగ్ రోడ్డు ఏర్పాటు చేయనున్న ప్రాంతంలో ఎంత ట్రాఫిక్ ఉందో అధికారులు అంచనా వేయనున్నారు. ఈ అంచనా ఆధారంగానే రింగ్ రోడ్డు డిజైన్, ఇతర సాంకేతిక అంశాలు ఖరారు చేయబడతాయి. డీపీఆర్ తయారీ పూర్తయిన తర్వాత, ప్రభుత్వానికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపనున్నారు. నిధులు మంజూరైతే, రింగ్ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా ప్రారంభమవుతాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, కర్నూలు నగరం మరింత సుందరంగా, సులభంగా ప్రయాణించే వీలు కలుగుతుంది.ఈ కొత్త రింగ్ రోడ్డు కల్లూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యను గణనీయంగా తగ్గిస్తుంది. వాహనాలు పట్టణంలోకి రాకుండా బయటి నుంచే వెళ్లేలా ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. దీనివల్ల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. లక్ష్మీపురం బైపాస్ నుంచి కోడుమూరు రోడ్డులోని పెద్దపాడు వరకు 7.2 కిలోమీటర్ల మేర మొదటి దశ నిర్మాణం ఉంటుంది. ఆ తర్వాత, పెద్దపాడు సమీపంలోని కోడుమూరు రోడ్డు నుంచి హైదరాబాద్ రహదారి అయిన ఎన్‌హెచ్-44 వద్ద మునగాలపాడు రోడ్డు వరకు మరో 9.9 కిలోమీటర్ల మేర రింగ్ రోడ్డును అనుసంధానం చేస్తారు. ఈ రింగ్ రోడ్డు నిర్మాణం వల్ల సూరత్ హైవేపై వెళ్లే వాహనాలు కల్లూరు పట్టణంలోకి రాకుండా, కోడుమూరు మార్గాన్ని ఉపయోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. ఇది పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది.ప్రజలకు ఇబ్బంది కలగకుండా, భవనాలు లేదా ప్రైవేటు భూములు కోల్పోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రింగ్ రోడ్డు నిర్మాణం ఎక్కువగా ప్రభుత్వ భూమిలోనే జరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తయితే, ప్రజలకు ప్రయాణం చాలా సులభతరం అవుతుందని, సమయం ఆదా అవుతుందని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ పేర్కొన్నారు. ఇది పట్టణ అభివృద్ధికి కూడా దోహదపడుతుంది

# కూటమిని చీల్చేది ఎలా...

విజయవాడ, డిసెంబర్ 9,ఏపీలో రాజకీయం ఆసక్తిగా మారుతుంది. ముఖ్యంగా కూటమి పార్టీల మధ్య చక్కటి సమన్వయం కొనసాగుతోంది. ఇది ఎంత మాత్రం రుచించడం లేదు జగన్మోహన్ రెడ్డిని అభిమానించే వారికి. ఆయన మంచి కోరే వారు చాలామంది తటస్తులుగా ఉన్నారు. వారు సైతం కూటమిగా ఉంటే జగన్మోహన్ రెడ్డికి లాభం లేదని తేల్చేస్తున్నారు. అందుకే కూటమి పార్టీలు విడిపోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. సాక్షి మీడియాతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ సోషల్ మీడియా సైనికుల వలే పని చేస్తున్నారు కూటమి పార్టీల మధ్య గొడవల కోసం. జన సైనికులపై సానుభూతి చూపుతూ టిడిపి పై రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు జనసేన ముసుగులో. కానీ కూటమిలో కింది స్థాయి శ్రేణులు ఏవేవో విభేదాలు చూపుతున్నాయి తప్ప.. నాయకత్వంలో నిర్ణయంలో ఎంత మాత్రం మార్పు లేదు. మరో 15 సంవత్సరాలు పాటు కూటమి కొనసాగుతుందని పవన్ కళ్యాణ్ ఇదివరకే చాలాసార్లు చెప్పారు. ఇప్పుడు చంద్రబాబుతో పాటు లోకేష్ అదే మాట చెబుతుండడంతో జగన్ సన్నిహితులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. తాజాగా పవన్ కళ్యాణ్ తమిళనాడు వెళ్లి కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికలకు ముందు ఎన్నో రకాల సమస్యల నడుమ ధర్మం వైపు నిలబడ్డానని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా నిర్ణయం కీలకంగా మారిన విషయాన్ని చెప్పుకొచ్చారు. ఇప్పుడే కాదు అన్నివేళలా పవన్ కళ్యాణ్ అదే విషయాన్ని చెబుతున్నారు. కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగుతుందని తేల్చి చెప్పారు. కూటమిలో నాయకత్వం విషయంలో పక్కన పెడితే.. ఎవరు నాయకత్వం వహిస్తారన్న ప్రశ్న తలెత్తకుండా.. మేము గొప్ప మీరు గొప్ప అన్న తేడా లేకుండా దాదాపు ఏడాదిన్నర పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్లారు. తమ మధ్య పొత్తు విచ్ఛిన్నం కాదు అని సంకేతాలు పంపగలరు. తమ మధ్య విభేదాలు వచ్చే అవకాశం లేదని.. క్షేత్రస్థాయిలో కిందిస్థాయిలో పార్టీ నేతల మధ్య విభేదాలు వచ్చిన పట్టించుకోమని సంకేతాల పార్టీల మధ్య పొత్తు చెదరదని వైసీపీ సన్నిహితులకు అర్థమయింది.

# ఉల్లికాడలను ఆహారంతో కలిపి తీసుకుంటున్నారా?



ఉల్లికాడలు, వీటిని స్ప్రింగ్ ఆనియన్స్ లేదా గ్రీన్ ఆనియన్స్ అని కూడా అంటారు. ఇవి వంటకాలకు ప్రత్యేక రుచిని ఇవ్వడమే కాకుండా, మన ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలను కలిగిస్తాయి. ఉల్లికాడల్లో విటమిన్లు, ఖనిజాలు , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఉల్లికాడల వలన కలిగే కొన్ని ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు చూద్దాం.. 1. రోగనిరోధక శక్తిని పెంచుతాయి: ఉల్లికాడల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి చాలా అవసరం. విటమిన్ సి శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది, ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. "మహిళలు బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో కలిగే మార్పులు ఇవే.!" 2. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: ఉల్లికాడల్లో సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి, ఇవి రక్తపోటును తగ్గించడానికి మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడానికి సహాయపడతాయి. ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఉల్లికాడల్లోని ఫోలేట్లు హోమోసిస్టీన్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి, ఇది గుండె జబ్బులకు ఒక ప్రమాద కారకం."ఎసిడిటీతో ఇబ్బంది పడుతున్నారా? హోమ్ రెమెడీస్‌తో ఇలా ట్రై చేయండి!" 3. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: ఉల్లికాడల్లో ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది మరియు ప్రేగు కదలికలను నియంత్రిస్తుంది. 4. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణ:"కుంకుడు కాయలతో తలస్నానం చేస్తున్నారా? " ఉల్లికాడల్లో క్రోమియం ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. క్రోమియం ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి అవసరం. 5. క్యాన్సర్ నివారణకు సహాయపడతాయి: ఉల్లికాడల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి. 6. ఎముకలను బలపరుస్తాయి: ఉల్లికాడల్లో విటమిన్ కె మరియు కాల్షియం ఉంటాయి, ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. విటమిన్ కె ఎముకల సాంద్రతను పెంచడంలో సహాయపడుతుంది మరియు కాల్షియం ఎముకలను బలపరుస్తుంది. 7. కంటి ఆరోగ్యం: ఉల్లికాడల్లో విటమిన్ ఎ ఉంటుంది, ఇది కంటి ఆరోగ్యానికి చాలా అవసరం. విటమిన్ ఎ కంటి చూపును మెరుగుపరుస్తుంది మరియు వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. 8. చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: ఉల్లికాడల్లో విటమిన్ సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి చర్మం మరియు జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది, ఇది చర్మాన్ని యవ్వనంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఉపయోగించే విధానం: ఉల్లికాడలను అనేక రకాలుగా ఉపయోగించవచ్చు. వాటిని సలాడ్లలో, సూప్‌లలో, కూరలలో, ఇతర వంటకాలలో ఉపయోగించవచ్చు. వాటిని పచ్చిగా లేదా వండిన తర్వాత తినవచ్చు.అయితే కొంతమందికి ఉల్లికాడలు అలెర్జీని కలిగించవచ్చు. అలెర్జీ లక్షణాలు ఉంటే, వాటిని తీసుకోవడం మానేయాలి. ఈ సమాచారం కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# బరువు తగ్గి స్లిమ్ గా కనిపించాలా? సూపర్ డ్రింక్.. వంద శాతం రిజల్ట్!



ఊబకాయం ఇప్పుడు ప్రతి ఒక్కరిని పీడిస్తున్న సమస్య. ఊబకాయం ఒకటి చాలు మనకు గంపగుత్తగా అనారోగ్య సమస్యలను తీసుకురావడానికి.. ఊబకాయంతో ఎవరైతే బాధపడతారో వారికి మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ సమస్య కూడా వచ్చే అవకాశం ఉంటుంది. బరువు తగ్గాలంటే ఈ ద్రావణం తీసుకోండి అయితే బరువు తగ్గడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా బరువు తగ్గని వారు ప్రతి రోజు ఉదయం వేడి నీళ్లలో ఒక పదార్థాన్ని కలుపుకొని తాగితే ఈజీగా బరువు తగ్గుతారు. మన బరువును తగ్గించి మనల్ని స్లిమ్ చేసే ఆ అద్భుతమైన ద్రావణం ఏమిటి? దానిని ఏ విధంగా తీసుకుంటే మనం బరువు తగ్గుతాము? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. "మహిళలు బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో కలిగే మార్పులు ఇవే.!" బరువు తగ్గటానికి సహజ మార్గాలే బెస్ట్ బరువు తగ్గడానికి ప్రయత్నం చేసే సమయంలో సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. సహజ మార్గాల ద్వారా బరువు తగ్గడం, కొద్ది కొద్దిగా బరువు తగ్గడమే మంచిది అని చాలామంది నిపుణులు చెబుతారు. బరువు తగ్గడానికి మొదట తక్కువ క్యాలరీల ఆహారాన్ని తీసుకోవాలని సూచిస్తారు. అంతే కాదు కొన్ని శక్తివంతమైన పానీయాలు తాగడం వల్ల కూడా బరువు తగ్గవచ్చునని చెబుతున్నారు. యాపిల్ సైడర్ వెనిగర్ తో అధిక బరువుకు చెక్ ఇక అటువంటి పానీయాల విషయానికి వస్తే వాటిల్లో ముఖ్యంగా చెప్పదగింది యాపిల్ సైడర్ వెనిగర్. ఈ ఆపిల్ సైడర్ వెనిగర్ ను ప్రతిరోజు మనం ఉదయం గోరువెచ్చని నీటిలో కలిపి తాగడం వల్ల వేగంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. మనం త్వరగా బరువు తగ్గాలంటే ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని సుమారు 20 మిల్లీలీటర్ల యాపిల్ సైడర్ వెనిగర్ తో కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇలా చేస్తే డేంజర్ ... జాగ్రత్త ఇది మాత్రమే కాకుండా భోజనానికి 15 నిమిషాలు ముందు కూడా ఆపిల్ సైడర్ వెనిగర్ ను తీసుకుంటే ఇది మన ఆహారం జీర్ణం కావడానికి దోహదం చేస్తుంది. అయితే బరువు తగ్గుతామని ఆపిల్ సైడర్ వెనిగర్ ను తరచూ తీసుకుంటే మాత్రం అనవసరమైన అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుంది. పరిమిత మోతాదులో ఆపిల్ సైడర్ వెనిగర్ ను తీసుకోవడం వల్ల ఇది మన ఆకలిని తగ్గిస్తుంది. "రెడ్ వైన్ తాగటం మంచిదా.. కాదా? తప్పక తెలుసుకోవాల్సిందే!" యాపిల్ సైడర్ వెనిగర్ తో ప్రయోజనాలు ఇలా అనవసరమైన అనారోగ్యకరమైన ఆహారాన్ని నిరోధిస్తుంది. ఇది మన శరీరంలో అదనపు కేలరీలు తీసుకోకుండా కాపాడుతుంది. మన కొవ్వును కరిగిస్తుంది. వేగంగా బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ మన శరీరంలో జీవక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ క్రియను కూడా మెరుగుపరుస్తుంది. ఆహారం నుండి పోషకాలను గ్రహించడంలోనూ సహాయం చేస్తుంది. కనుక ప్రతిరోజు క్రమం తప్పకుండా పరిమిత మోతాదులో యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుంటే బరువు తగ్గి స్లిమ్ గా కనిపిస్తారు.

# ఎసిడిటీతో ఇబ్బంది పడుతున్నారా? హోమ్ రెమెడీస్‌తో ఇలా ట్రై చేయండి!



ఎసిడిటీ అనేది తరచూ చాలా మందిని బాధించే ఒక సాధారణ ఆరోగ్య సమస్య. కడుపులో అధికంగా ఆమ్లం ఉత్పత్తి అయినప్పుడు, గుండెల్లో మంట, పుల్లటి తేన్పులు, కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇది ఎక్కువగా అవుట్‌డోర్ ఫుడ్, జంక్ ఫుడ్, లేదా ఎర్ర మసాలా పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల సంభవిస్తుంది. అయితే, ఎసిడిటీని తగ్గించడానికి హోమ్ రెమెడీస్ అనేవి చాలా ఉపయుక్తంగా ఉంటాయి. ఇవి సులభంగా లభిస్తాయి మరియు ఆహార అలవాట్లలో చిన్న మార్పులతో ఎసిడిటీ సమస్యను నియంత్రించవచ్చు. 1. చల్లటి పాలు: పాలలో కాల్షియం ఉంటుంది, ఇది కడుపులోని ఆమ్లాన్ని తటస్థీకరించడానికి సహాయపడుతుంది. ఎసిడిటీగా ఉన్నప్పుడు ఒక గ్లాసు చల్లటి పాలు తాగితే తక్షణ ఉపశమనం లభిస్తుంది. "మహిళలు బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో కలిగే మార్పులు ఇవే.!" 2. అరటిపండు: అరటిపండులో సహజ యాంటాసిడ్లు ఉంటాయి, ఇవి కడుపులోని ఆమ్లాన్ని తగ్గిస్తాయి. ప్రతిరోజు ఒక పండిన అరటిపండు తినడం వల్ల ఎసిడిటీని నివారించవచ్చు. 3. కొబ్బరి నీరు: కొబ్బరి నీరు ఎసిడిటీని తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది కడుపులోని ఆమ్లాన్ని తటస్థీకరించడమే కాకుండా, శరీరానికి చల్లదనాన్ని కూడా అందిస్తుంది. 4. తులసి ఆకులు: తులసి ఆకుల్లో ఉండే ఔషధ గుణాలు ఎసిడిటీని తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని తులసి ఆకులను నమలడం లేదా తులసి ఆకుల టీ తాగడం వల్ల ఉపశమనం పొందవచ్చు. "మినప గారెలు, కొచ్చరి చట్నీ కలిపి తింటున్నారా? " 5. అల్లం: అల్లం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . ఎసిడిటీని తగ్గిస్తుంది. అల్లం టీ తాగడం లేదా భోజనంలో అల్లాన్ని ఉపయోగించడం మంచిది. 6. సోంపు గింజలు: సోంపు గింజలు జీర్ణక్రియకు సహాయపడతాయి . ఎసిడిటీని తగ్గిస్తాయి. భోజనం తర్వాత కొన్ని సోంపు గింజలు నమలడం వల్ల ప్రయోజనం ఉంటుంది. 7. మజ్జిగ: మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది, ఇది కడుపులోని ఆమ్లాన్ని నియంత్రిస్తుంది. భోజనం తర్వాత మజ్జిగ తాగడం వల్ల ఎసిడిటీని నివారించవచ్చు. "కుంకుడు కాయలతో తలస్నానం చేస్తున్నారా? " 8. జీలకర్ర నీరు: జీలకర్ర నీరు కడుపులోని ఆమ్లాన్ని తటస్థీకరించడానికి సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ జీలకర్ర వేసి మరిగించి, చల్లార్చి తాగాలి. 9. యాపిల్ సైడర్ వెనిగర్: యాపిల్ సైడర్ వెనిగర్ కడుపులోని జూఊ స్థాయిని సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగాలి. 10. ఆహార నియమాలు: నూనె , మసాలాలు ఎక్కువగా ఉన్న ఆహారాలకు దూరంగా ఉండాలి. సమయానికి భోజనం చేయాలి . ఎక్కువసేపు ఖాళీ కడుపుతో ఉండకూడదు. ఆల్కహాల్ , ధూమపానం మానుకోవాలి. పుల్లటి పండ్లు, సిట్రస్ పండ్లను తక్కువగా తీసుకోవాలి. ఎక్కువ నీరు త్రాగాలి. ఈ హోం రెమెడీస్‌తో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం కూడా చాలా ముఖ్యం. సమస్య తీవ్రంగా ఉంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# బిస్కెట్లు తినే అలవాటుంటే నేరుగా పైకే!

బిస్కెట్లు అంటే చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన చిరుతిండి. ఈ రుచికరమైన చిరుతిండి ఆరోగ్యానికి ఎంతో హానికరం అనే విషయం చాలామందికి తెలియదు. బిస్కెట్లు తినే అలవాటు ఉండటంవల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా రకాల బిస్కెట్లలో కేలరీలు అధికంగా ఉంటాయి. ఇవి మనం రోజువారీ తీసుకోవాల్సిన కేలరీల కంటే ఎక్కువగా ఉండి శరీరంలో కొవ్వు పెరిగి, ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. కెమికల్స్ కలుపుతారు బిస్కెట్లలో చక్కెర అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచి, డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తీవ్రంగా పెంచుతుంది. కొన్ని రకాల బిస్కెట్లలో హానికరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. బిస్కెట్లలో ఫైబర్ తక్కువగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు మంచిది. ఫైబర్ తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల మలబద్ధకం వస్తుంది. చాలా బిస్కెట్లలో కృత్రిమ రంగులు, రుచులు ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని పాడుచేస్తాయి. బిస్కెట్లలో అనేక రకాల రసాయనాలు కలుపుతారు. ఎన్ని నెలలు గడిచినా ముక్కిపోయిన వాసన రాకుండా ఉండేందుకు, అలాగే కరకరలాడుతూ ఉండేందుకు, రుచిగా ఉండేందుకు.. ఇలా దాదాపుగా ఆరు నుంచి ఎనిమిది వరకు రసాయనాలు కలుపుతారని, వాటిని తినకపోతే వచ్చే నష్టమేమీ ఉండదని వైద్యులు చెబుతున్నారు. ఒశ్రీబనీ ఖీవజీట "వేగంగా బరువు తగ్గేందుకు వాటర్ థెరపీ.. ఇలా ట్రై చెయ్యండి!" పళ్లు పాడవుతాయి బిస్కెట్లలో సోడియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును పెంచి, గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. బిస్కెట్లలో ఉండే చక్కెర దంతాలపై పేరుకుపోయి, దంతాలు పాడవడానికి కారణమవుతుంది. కొంతమందికి బిస్కెట్లలో ఉండే కొన్ని పదార్థాలవల్ల అలర్జీ వస్తుంది. బిస్కెట్లు తరచూ తినడం వల్ల బరువు పెరుగుతారు. బిస్కెట్లు తినాలనుకుంటే తక్కువ మొత్తంలో తినాలి. చక్కెర, కొవ్వు, సోడియం తక్కువగా ఉండే ఆరోగ్యకరమైన బిస్కెట్లను ఎంచుకోండి. బిస్కెట్లకు బదులుగా పండ్లు, కూరగాయలు, గింజలు వంటి ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం అన్నింటికంటే ఉత్తమం. బిస్కెట్లు తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి వీటిని ఎంత తక్కువగా తీసుకుంటే అంత మేలు. ఆరోగ్యకరమైన జీవనశైలి కావాలంటే బిస్కెట్లను మానివేయాలి.



# మినప గారెలు, కొచ్చరి చట్నీ కలిపి తింటున్నారా?

వింటే భారతం వినాలి.. తింటే గారెలు తినాలి అనేది తెలుగు భాష ఆవిర్భవించినప్పటి నుంచి ఉన్న సామెత. మహాభారతం ఎంత బాగుంటుందో తినడానికి మినపగారెలు కూడా అంతే బాగుంటాయి. వాటి రుచి వేరు. మహా కవులు, రచయితలెందరో తమ భార్యలను మినప గారెలు చేసిపెట్టమని వేడుకున్నవారే. అంతటి మహానుభావులే ఆ గారెలకు దాసులయ్యారు. వీటిని కొబ్బరి పచ్చడితో కలిపి తింటే మరింత రుచికరంగా ఉంటుంది. వీటితోపాటు పుదీనా పచ్చడి, నారింజ పచ్చడి కూడా గారెలకు బాగా సరిపోతుంది. మినప గారెల ఆరోగ్య ప్రయోజనాలు మినప పప్పును బాగా నానబెట్టిన తర్వాత మెత్తగా రుబ్బాలి. బాండీలో వీటిని వేయడానికి ముందు పిండితో కొంచెం ఉప్పు, కారప్పొడి కలపాలి. నూనెలో బంగారు రంగు వచ్చే వరకు వేయాలి. మినప పప్పు ప్రోటీన్‌కు మంచి మూలం. ప్రోటీన్ శరీరానికి బలం ఇచ్చి కండరాల నిర్మాణానికి సహాయపడుతుంది. అంతేకాదు.. జీవక్రియను



మెరుగుపరుస్తుంది. గారెలు ఫైబర్‌తో ఉండటంవల్ల మలబద్ధకాన్ని నివారిస్తాయి. బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. మినప పప్పులో విటమిన్లు, ఖనిజాలు, ఇనుము పుష్కలంగా ఉంటాయి. రక్తహీనతను నివారించడానికి ఇనుము సహాయపడుతుంది."రెడ్ వైన్ తాగటం మంచిదా.. కాదా? తప్పక తెలుసుకోవాల్సిందే!" గుండె ఆరోగ్యంగా ఉంటుంది మినప పప్పులోని ఫైబర్, ఇతర పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పప్పులోని గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడానికి తోడ్పడుతుంది. వీటిల్లో రకరకాల గారెలు కూడా ఉన్నాయి. సాధారణంగా మనం ఇంట్లో వేసుకునే గారెలు కాకుండా ఉల్లిపాయ మినప గారెలు, పచ్చిమిరపకాయ గారెలు, కరివేపాకు గారెలు.. ఇలా రకరకాల గారెలు ఉంటాయి. తినడానికి గారెలు మాత్రం ఆరోగ్యకరమైన ఎంపిక అవడమే కాకుండా మన ఆహారంలో ఒక భాగం చేసుకుంటే ఎంతో ఆరోగ్యవంతంగా ఉండొచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. ప్రతిరోజు కనీసం రెండు గారెలు తినండి.




# పొట్టి పోరుకు వేళాయె.. నేడు భారత్, దక్షిణాఫ్రికా తొలి టీ20

## జోరుమీదున్న టీమిండియా

కటక్ : భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య పొట్టి పోరుకు వేళయైంది. ఇరు జట్ల ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు మంగళవారం కటక్‌లో తెరలేవనుంది. స్వదేశం వేదికగా ఫిబ్రవరిలో టీ20 ప్రపంచకప్ టోర్నీ జరుగనున్న నేపథ్యంలో ఈ సిరీస్‌ను రెండు జట్లు సన్నాహకంగా భావిస్తున్నాయి. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో సొంత ఇలాఖాలో సత్తాచాటేందుకు టీమ్‌ఇండియా తహతహలాడుతున్నది. మెగాటోర్నీ నాటికి తుది జట్టుపై ఓ స్పష్టమైన అవగాహనకు వచ్చేందుకు సఫారీ సిరీస్‌ను ఉపయోగించుకోవాలని టీమ్ మేనేజ్‌మెంట్ చూస్తున్నది. టెస్టు సిరీస్ వైట్‌వాష్‌ను మరిపిస్తూ వన్డే సిరీస్‌ను ఖాతాలో వేసుకున్న భారత్ అదే జోరులో పొట్టి సిరీస్‌ను దక్కించుకునేందుకు పట్టుదలతో ఉంది.సూర్యకుమార్‌యాదవ్ కెప్టెన్సీలో బరిలోకి దిగనున్న భారత్ అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచిస్తున్నది. ముఖ్యంగా గాయాల నుంచి పూర్తిగా తేరుకున్న ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, వైస్ కెప్టెన్ శుభ్‌మన్‌గిల్ రీఎంట్రీ జట్టులో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఆసియాకప్ టోర్నీ తర్వాత జాతీయ జట్టుకు దూరమైన హార్దిక్..ఇటీవలి సయ్యద్ ముస్తాక్‌అలీ టీ20 టోర్నీలో బరోడా తరఫున ఆకట్టుకున్నాడు. అటు బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ రాణించాడు. పూర్తి ఫిట్‌నెస్‌తో కనిపిస్తున్న హార్దిక్ చేరికతో జట్టు కాంబినేషన్ మారనుంది. మరోవైపు సఫారీలతో టెస్టు సిరీస్‌లో మెడనొప్పితో జట్టుకు దూరమైన గిల్ రాకతో టాపార్డర్ బలోపేతం కానుంది.హార్డ్ హిట్టింగ్ ఓపెనర్ అభిషేక్‌శర్మ జతగా గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. తమదైన రోజున ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయని నైజంతో బ్యాటు ఝులిపించే అభిషేక్‌కు గిల్ తోడైతే పరుగుల వరద పారినట్లే.



కెప్టెన్ సూర్యకుమార్ ఫామ్‌పై ఆందోళన కొనసాగుతున్నది. గత ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున 717 పరుగులతో అదరగొట్టిన సూర్యకుమార్ పూర్తిస్థాయి కెప్టెన్‌గా మారిన తర్వాత గత 15 ఇన్నింగ్స్‌లో 15.33 సగటుతో కేవలం 184 పరుగులకే పరిమితమయ్యాడు. గత 20 మ్యాచ్‌ల నుంచి కెప్టెన్ ఒక్కసారి కూడా అర్ధసెంచరీ మార్క్ అందుకోలేకపోయాడు.గతంలో 187గా ఉన్న స్ట్రైక్‌రేట్ ప్రస్తుతం 127కు పడిపోయింది. వికెట్‌కీపర్, బ్యాటర్ కోసం సంజూ శాంసన్, జితేశ్‌శర్మ మధ్య పోటీ కొనసాగుతున్నది. గత ఆసీస్ సిరీస్‌లో శాంసన్‌ను పక్కకుపెట్టి జితేశ్‌కు అవకాశమివ్వడం కొత్త ఆలోచనలకు తెరతీసింది. ఓపెనర్‌గా మూడు సెంచరీలు చేసిన శాంసన్..గిల్ రాకతో మిడిలార్డర్‌కు పరిమితం కావాల్సి వచ్చింది. ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేసే సామర్థ్యం కల్గిన శాంసన్..జితేశ్ నుంచి పోటీ ఎదుర్కొంటున్నాడు. ఈ సిరీస్‌లో మేనేజ్‌మెంట్ ఎవరి వైపు మొగ్గుచూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.దీటైన పోటీకి : టెస్టు సిరీస్ వైట్‌వాష్ చేసి వన్డే సిరీస్ చేజార్చుకున్న దక్షిణాఫ్రికా..పొట్టి పోరులో దీటైన పోటీనిచ్చేందుకు తహతహలాడుతున్నది. మార్క్మ్ నేతృత్వంలో బరిలోకి దిగుతున్న సఫారీలు..మెగాటోర్నీకి ఈ సిరీస్‌ను సన్నాహకంగా తీసుకుంటున్నది. గత ప్రపంచకప్ తర్వాత తొలిసారి జట్టులోకి వచ్చిన సీనియర్ పేసర్ నోకియా..సఫారీల పేస్ దళాన్ని ముందుకు నడిపించనున్నాడు. గాయాలతో ఇప్పటికే టోనీ డీ జార్జ్, కెవాన్ ఫకా జట్టుకు దూరం కాగా, కేశవ్ మహారాజ్, యాన్సెన్ జట్టుకు కీలకం కానున్నారు.

# కుల్దీప్ కాదు.. అతనే బుమ్రాలా ప్రభావం చూపగలడు: మాజీ క్రికెటర్

టీమిండియా స్టార్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై మాజీ క్రికెటర్, బౌలింగ్ కోచ్ శ్రీధరన్ శ్రీరామ్ ప్రశంసల జల్లు కురిపించాడు. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాలా వరుణ్ చక్రవర్తి ప్రభావం చూపగలడని అభిప్రాయపడ్డాడు. సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్‌లో స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇవ్వాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు సూచించాడు.భారత్, సౌతాఫ్రికా మధ్య ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా కటక్ వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లతో ఆడుతుందా? లేక పేసర్లతో బరిలోకి దిగుతుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఒకే ఒక్క స్పెషలిస్ట్ స్పిన్నర్‌ను ఆడించాలంటే కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలో ఎవర్ని ఆడిస్తారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఈ వ్యవహారంపై స్పందించిన శ్రీధరన్ శ్రీరామ్.. కుల్దీప్ యాదవ్ కంటే వరుణ్ చక్రవర్తి మెరుగైన బౌలర్ అని అభిప్రాయపడ్డాడు. వరుణ్ చక్రవర్తి పవర్ ప్లేలో కూడా బౌలింగ్ చేయగలడని చెప్పాడు.షమీ, వరుణ్ చక్రవర్తిని ఎందుకు పక్కన పెట్టారు: హర్భజన్ సింగ్షమీ, వరుణ్ చక్రవర్తిని ఎందుకు పక్కన పెట్టారు: హర్భజన్ సింగ్'వరుణ్ చక్రవర్తి అద్భుతమైన బౌలర్. నిరంతరం తన బౌలింగ్ నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటూనే ఉంటాడు. గతంలో కంటే ఇప్పుడు అతను కఠినమైన ఓవర్లలో బౌలింగ్ చేస్తున్నాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పవర్ ప్లేలో కూడా వరుణ్ చక్రవర్తిని ఉపయోగిస్తున్నాడు. అతను 17, 18వ ఓవర్లలో కూడా బౌలింగ్ చేయగలడు. వికెట్ అవసరమైనప్పుడల్లా సూర్య.. వరుణ్‌కే బంతిని అందిస్తాడు. భారత జట్టుపై జస్‌ప్రీత్ బుమ్రా ప్రభావం చూపినట్లుగానే.. వరుణ్ చక్రవర్తి టీ20 మ్యాచ్‌ల్లో ప్రభావం చూపుతున్నాడు.భారత జట్టు బౌలింగ్‌కు వరుణ్ చక్రవర్తి కీలకం. భారత పిచ్‌లపై అతను మరింత ప్రమాదకరంగా మారుతాడు. వరుణ్ చాలా ఆలస్యంగా క్రికెట్‌లోకి వచ్చాడు. ఈ క్రమంలోనే అతను ఒక విషయాన్ని గ్రహించాడు. ఇతరుల కంటే భిన్నంగా ఉంటేనే గుర్తింపు లభిస్తుందని అతను అర్థం చేసుకున్నాడు. దాంతోనే అద్భుతమైన బౌలింగ్ నైపుణ్యాలను నేర్చుకున్నాడు.బుమ్రా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి ఎక్స్ ఫ్యాక్టర్ ఆటగాళ్లు. కానీ దురద?ష్టవశాత్తు కుల్దీప్, వరుణ్ చక్రవర్తి కలిసి ఆడలేని పరిస్థితి నెలకొంది. ఇద్దరూ అద్భుతమైన బౌలర్లే. కానీ జట్టులో ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లను ఆడించలేని పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో కుల్దీప్ యాదవ్‌కు బదులుగా వరుణ్ చక్రవర్తిని ఆడించామని చెబుతా. ఎందుకంటే వరుణ్ చక్రవర్తి పవర్ ప్లేలో కూడా బౌలింగ్ చేయగలడు. కుల్దీప్ ఇంకా ఆ సామర్థ్యాన్ని పొందలేదు.'అని శ్రీధరన్ శ్రీరామ్ అభిప్రాయపడ్డాడు.




# టి-20 సిరీస్‌కి ముందు భారత్‌కు భారీ షాక్




భారత పర్యటనలో సౌతాఫ్రికా జట్టు టెస్ట్ సిరీస్‌ని 2-0తో వైట్‌వాష్ చేసింది. దీనికి ప్రతీకారంగా భారత్ వన్డే సిరీస్‌ని 2-1 తేడాతో సొంతం చేసుకుంది. నేడు ఇరు జట్లు మధ్య టి-20 సిరీస్ ప్రారంభం కానుంది. మంగవారం రాత్రి ఏడు గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే ఈ మ్యాచ్‌కి ముందు భారత్‌కు ఊహించని షాక్ తగిలింది. గాయం కారణంగా జట్టుకు దూరమైన స్టార్ ఆల్ రౌండర్ హార్థిడ్ పాండ్యా.. మళ్లీ ఈ మ్యాచ్‌తో రీ ఎ?రంట్రీ ఇస్తున్నడనే వార్తలు వచ్చాయి. అయితే హార్థిక్ టి-20 సిరీస్ మొదటి మ్యాచ్‌లో హార్థిక్ పాల్గొనే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. గాయం నుంచి కోలుకున్న తర్వాత హార్థిక్ అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి మ్యాచ్ ఆడే ముందు పాండ్యా దేశవాళీ టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో పాల్గొంటున్నాడు బరోడా తరఫున ఇప్పటికే రెండు మ్యాచ్‌లు ఆడాడు. హార్దిక్ షెడ్యూల్ ప్రకారం సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్నా బీసీసీఐ మాత్రం రెండు మ్యాచ్‌లు సరిపోతాయని నిర్ణయించింది. దీంతో పాండ్యా నేరుగా తొలి మ్యాచ్ జరిగే కటక్‌కు చేరుకున్నాడు. ఈ క్రమంలో ట్రైనింగ్‌లో కూడా అతడు ఒంటిరిగా పాల్గొన్నా?. దీంతో హార్థిక్ మ్యాచ్‌లో పాల్గొనడం పక్కా అని అంతా భావించారు. కానీ, అనుకోకుండా సోమవారం అతడు ప్రాక్టీస్‌కి రాలేదు. దీంతో హార్థిక్ మళ్లీ గాయపడ్డాడా.? అన్న ఆందోళన అభిమానుల్లో నెలకొంది. కానీ, హార్థిక్‌కు ఎటువంటి గయాం లేదని ఓ ప్రముఖ క్రీడా పత్రక పేర్కొంది.

# 2026 ఐపీఎల్ కోసం ఆటగాళ్ల వేలం.. తుది జాబితాలో 350 మంది క్రికెటర్లు

అబుదాబి: 2026 ఐపీఎల్ సీజన్‌కు డిసెంబర్ 16వ తేదీన ఆటగాళ్ల వేలం) జరగనున్నది. ఆ వేలంలో సుమారు 350 క్రికెటర్లు పాల్గొననున్నారు. దాంట్లో 240 మంది భారతీయ క్రికెటర్లు ఉన్నారు. టీ20 క్రికెట్ లీగ్ కోసం అబుదాబిలో వేలం జరగనున్నది. సౌతాఫ్రికా బ్యాటర్ క్వింటన్ డీకాక్.. వేలం తుది లిస్టులో చేరాడు. వన్డే రిటైర్మెంట్ నుంచి వెనక్కి వచ్చిన అతను.. తాజా భారత్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పాల్గొన్న విషయం తెలిసిందే. కోటి బేస్‌ప్రైజ్‌పై అతను అందుబాటులో ఉన్నాడు. ఆసీస్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ కూడా 2 కోట్ల బేస్‌ప్రైజ్‌పై వేలానికి రెడీ అయ్యాడు. 2021లో చివరిసారి స్టీవ్ స్మిత్ ఐపీఎల్ ఆడాడు.వాస్తవానికి ఐపీఎల్ ప్లేయర్ ఆక్షన్ కోసం 1390 మంది రిజిస్టర్ చేసుకున్నారు. దాంట్లో నుంచి 350 మందిని షార్ట్‌లిస్ట్ చేశారు. తొలి సెట్‌లో భారత బ్యాటర్లు పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్.. 75 లక్షల బేస్‌ప్రైజ్‌పై వేలంలో నిలిచారు. ఇక ఆసీస్ ప్లేయర్ కెమరూన్ గ్రీన్, జేక్ ఫ్రేజర్ మెక్‌గార్క్, కివీస్ ప్లేయర్ డేవాన్ కాన్వే, సౌతాఫ్రికా బ్యాటర్ డేవిడ్ మిల్లర్ 2 కోట్ల బేస్‌ప్రైజ్‌పై లిస్టులో ఉన్నారు. తాజాగా జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో అత్యధిక రన్స్ చేసిన కునాల్ చండేలా, వికెట్లు తీసిన అశోక్ కుమార్ 2 కోట్ల బేస్‌ప్రైజ్‌లో ఉన్నారు.కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఈసారి ప్లేయర్ల కోసం 64.3 కోట్లతో వేలంలో పాల్గొననున్నది. అయిదు సార్లు టోర్నీ గెలిచిన చెన్నై జట్టు 43.4 కోట్లతో , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 25.5 కోట్ల పర్స్‌మనీతో వేలంలో పాల్గొననున్నాయి. ఈసారి వేలం కోసం 21 మంది ఇంగ్లండ్ క్రికెటర్లు పోటీపడుతున్నారు. వికెట్ కీపర్, బ్యాటర్ జేమీ స్మిత్, గస్ అట్కిన్‌సన్, లివింగ్‌స్టోన్, బెన్ డక్కెట్ రేసులో ఉన్నారు.ఆస్ట్రేలియాకు చెందిన 19 మంది ఆటగాళ్లకు వేలంలో పాల్గొంటున్నారు. దాంట్లో గ్రీన్ టాప్ లిస్టులో ఉన్నారు. జోష్ ఇంగ్లిష్, షార్ట్, కూపర్ కొన్నలీ, వెబ్‌స్టర్ కూడా ఉన్నారు. 15 మంది దక్షిణాఫ్రికా ఆటగాళ్లలో డీకాక్, మిల్లర్ ఉన్నారు. ఫాస్ట్ బౌలర్లు నోర్జే, లుంగి ఎంగిడి, గెరాల్డ్ కోయిట్జ్, ముల్డర్ ఉన్నారు. వెస్టిండీస్‌కు చెందిన అల్జరీ జోసెఫ్, షామర్ జోసెఫ్, అకీమ్ అగస్టీ, షాయ్ హోప్, రోస్టన్ చేజ్‌తో పాటు 9 మంది ఉన్నారు. శ్రీలంక క్రికెటర్లలో హసరంగ, దునిత్ వెల్లలగే, తీక్షణ, ట్రావీన్ మాథ్యూ, నిషాంక, కుశాల్ మెండిస్, పెరీరా ఉన్నారు.కాన్వే, రవీంద్రతో పాటు 16 మంది కివీస్ క్రికెటర్లు వేలంలో ఉన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన గుర్బాస్, నవీన్ ఉల్ హక్‌తో పాటు మొత్తం 19 మంది ప్లేయర్లు వేలం జాబితాలో ఉన్నారు.




# ప్రియురాలి అసభ్యకరమైన వీడియో వైరల్.. హార్దిక్ పాండ్యా ఆగ్రహం





బాలీవుడ్ ఫొటోగ్రాఫర్లపై టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన ప్రియురాలు మహికా శర్మను ఫొటోలు, వీడియోలు తీసే క్రమంలో హద్దులు దాటిన పపరాజీలపై మండిపడ్డాడు. మహికా శర్మ.. ఓ రెస్టారెంట్ మెట్లు దిగి వస్తుండగా పపరాజీలు తమ కెమెరాలను క్లిక్‌మనిపించారు. అసభ్యంగా ఫొటోలు, వీడియోలు తీయగా నెట్టింట వైరల్ అయ్యాయి. ఈ ఫొటోలు, వీడియోలపై సోషల్ మీడియా వేదికగా మండిపడిన హార్దిక్ పాండ్యా.. చీప్ సెన్సేషనలిజమ్ కోసం ఇలా దిగజరాడం సరికాదన్నాడు. మహిళలను గౌరవించాలని హితవు పలికాడు. ఇకపై ఫొటోలు తీసేటప్పుడు మైండ్‌ఫుల్‌గా ప్రవర్తించాలన్నాడు.'సెలెబ్రిటీగా జీవించడం అంటే అందరి చూపు, పరిశీలన ఉంటాయి అని నాకు తెలుసు. ఇది నా జీవితంలో భాగమే. కానీ ఈ రోజు హద్దులు దాటిన సంఘటన ఒకటి చోటు చేసుకుంది. మహికా శర్మ.. బాంద్రా రెస్టారెంట్ మెట్లపై నుంచి నడుస్తూ వస్తుండగా.. ఏ స్త్రీని తీయని కోణంలో ఫొటోలను క్యాప్చర్ చేసే ప్రయత్నం పపరాజీలు చేశారు. ఒక వ్యక్తిగత క్షణాన్ని చీప్ సెన్సేషనలిజమ్‌గా మార్చారు.హెడ్‌లైన్స్, క్లిక్‌ల కోసం ఇంతలా దిగజారడం సరికాదు. స్త్రీలను గౌరవించడం ప్రాథమిక నియమం. ప్రతీ ఒక్కరు హద్దులు కలిగి ఉండాలి. ప్రతీ రోజు ఎంతో కష్టపడే మీడియా సోదరులంటే నాకు ఎంతో గౌరవం. వారికి నేను ఎల్లప్పుడూ సహకరిస్తాను. కానీ ఇలాంటి విషయాల పట్ల కాస్త ఎక్కువ శ్రద్ధ వహించాలని కోరుతున్నా.ప్రతీది క్యాప్చర్ చేయాల్సిన అవసరం లేదు. ప్రతీ కోణాన్ని తీసుకోవాల్సిన అవసరం అంతకంటే లేదు. కాస్త మానవత్వంతో వ్యవహరిద్దాం. ధన్యవాదాలు.'అని హార్దిక్ పాండ్యా ఇన్‌స్టా స్టోరీలో సుదీర్ఘ పోస్ట్ పంచుకున్నాడు. నటాషా స్టాంకోవిచ్‌తో విడాకుల అనంతరం పలువురు సెలెబ్రిటీలతో డేటింగ్ చేసిన హార్దిక్ పాండ్యా.. మహికా శర్మతో ప్రేమలో ఉన్నట్లు ఇటీవల ప్రకటించాడు. ప్రస్తుతం ఈ ఇద్దరూ తమ డేటింగ్ లైఫ్‌ను ఆస్వాదిస్తున్నారు.

# బుమ్రాకి పార్ట్‌నర్‌గా అతడు బౌలింగ్ చేయాలి: పార్థివ్ పటేల

భారత్-దక్షిణాఫ్రికా మధ్య మరికొన్ని గంటల్లో తొలి టి-20 మ్యాచ్ జరగనుంది. కటక్ వేదికగా ఇరు జట్లు తలపడనున్నాయి. దీని తర్వాత మరో నాలుగు మ్యాచ్‌లు ఆడుతాయి. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్.. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ గురించి పలు సూచనలు చేశాడు. బుమ్రా సేవల్ని జాగ్రత్తగా వాడుకోవాలని అన్నాడు. "నేను కొన్ని విషయాలపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను? అందులో ఒకటి భారత జట్టు బుమ్రా సేవల్ని ఎలా ఉపయోగించుకుందా అని. ఆసియా కప్ నుంచి టీం ఇండియా బుమ్రాతో పవర్‌ప్లేలోనే మూడు ఓవర్లు బౌలింగ్ చేయిస్తోంది. దీని వల్ల అతడు చివర్లో ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేసే అవకాశం ఉంది. అందుకే భారత జట్టు అతడి బౌలింగ్‌ని జాగ్రత్తగా వాడుకోవాలి. ఒకవేళ మ్యాచ్ ప్రారంభంలోనే అతడితో మూడు ఓవర్లు బౌలింగ్ చేయిస్తే.. డెత్ ఓవర్‌లో బుమ్రా పార్ట్‌నర్‌గా అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్ చేయాల్సి ఉంటుంది" అని పార్థివ్ పటేల్ వ్యాఖ్యానించాడు.






# 'ఈషా' ట్రైలర్: ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..




హార్రర్ థ్రిల్లర్ జానర్ కు ఎప్పుడూ ఒక సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. రొటీన్ గా భయపెట్టే దెయ్యం కథల కంటే, కాస్త కొత్త పాయింట్ తో, లాజిక్ తో వస్తే ఆడియెన్స్ కచ్చితంగా ఆదరిస్తారు. ఇప్పుడు అదే ప్రయత్నంతో 'ఈషా' అనే చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. లేటెస్ట్ గా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ ను గమనిస్తే, రెగ్యులర్ హార్రర్ ఫార్ములాకు కాస్త భిన్నంగా, ఒక ఇంట్రెస్టింగ్ ట్విస్ట్ తో కథను నడిపించినట్లు కనిపిస్తోంది. బలంగా నమ్మే స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎక్స్ పోజ్ చేయడానికి బయలుదేరిన వీరికి, బబ్లూ పృథ్వీరాజ్ రూపంలో ఒక సవాలు ఎదురవుతుంది. "ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే.." అంటూ ఆయన విసిరే ఛాలెంజ్ తో వీరు ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడతారు. సైన్స్ కు, అతీంద్రియ శక్తులకు మధ్య జరిగే క్లాష్ దీన్ని ఆసక్తికరంగా మలిచారు. ట్రైలర్ లోని విజువల్స్ చాలా వరకు బ్లూ అండ్ డార్క్ థీమ్ లో సాగాయి. ముఖ్యంగా ఆ పాడుబడిన బంగ్లా, అక్కడ నేల మీద వేసి ఉన్న యంత్రాలు, క్షుద్ర పూజల సెటప్ సినిమాలోని మూడ్ ని ఎలివేట్ చేశాయి. కెమెరామెన్ సంతోష్ లైటింగ్ వాడిన విధానం, దానికి ఆర్ఆర్ ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తోడై కొన్ని చోట్ల ఉలిక్కిపడేలా చేశాయి. సౌండ్ డిజైన్ హార్రర్ సినిమాలకు ఎంత ముఖ్యమో ఇందులో మరోసారి వినిపించింది. ఇందులో త్రిగున్, హెబ్బా పటేల్, సిరి హన్మంత్ ప్రధాన పాత్రల్లో కనిపిస్తున్నారు. ట్రైలర్ లో వీరి హావభావాలు, ముఖ్యంగా భయంతో వణికిపోయే సన్నివేశాల్లో వారి నటన సహజంగా ఉంది. హెబ్బా పటేల్ కు దెయ్యం పట్టడం, ఆమె వింతగా ప్రవర్తించే షాట్స్ ఆసక్తిని రేపుతున్నాయి. కేవలం గ్లామర్ కోసమే కాకుండా, కథలో వీరి పాత్రలకు ప్రాధాన్యత ఉన్నట్లు అర్థమవుతోంది. ఈ ప్రాజెక్ట్ కు ఉన్న ప్రధాన బలం దీని వెనుక ఉన్న నిర్మాతలు. బన్నీ వాస్, వంశీ నందిపాటి వంటి జడ్జిమెంట్ ఉన్న నిర్మాతలు ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల చిన్న సినిమాలను ఎంకరేజ్ చేస్తూ కంటెంట్ ఉన్న చిత్రాలను అందిస్తున్న వీరు, ఈ సినిమాను ప్రజెంట్ చేస్తున్నారంటే కథలో ఏదో పాయింట్ ఉండే ఉంటుందని భావించవచ్చు. హెచ్ వి ఆర్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రంలో ప్రొడక్షన్ వాల్యూస్ డీసెంట్ గా ఉన్నాయి. డిసెంబర్ 12న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ట్రైలర్ చివర్లో వచ్చే ట్విస్ట్ లు, ఫాస్ట్ కట్స్ సినిమా మీద ఒక క్యూరియాసిటీని అయితే క్రియేట్ చేశాయి. మరీ ఓవర్ హైప్ లేకుండా, ఒక పక్కా హార్రర్ థ్రిల్లర్ ను చూడాలనుకునే వారికి ఇదొక మంచి ఛాయిస్ అయ్యేలా ఉంది. థియేటర్ లో ఆ సౌండ్ ఎఫెక్ట్స్ తో ఈ దెయ్యం కథ ఏ మేరకు భయపెడుతుందో చూడాలి.

# వివాహాన్ని రద్దు చేసుకున్న స్మృతి.. పరిచయం మొదలు బ్రేకప్ వరకూ.. ఏం జరిగింది?

: భారతదేశం గర్వించదగ్గ మహిళా క్రికెటర్లలో స్మృతి మంధాన ఒకరు. అలాంటి స్మృతి మంధాన జీవితం ఈ మధ్యకాలంలో వార్తల్లో నిలిచింది. దానికి కారణం పీటల వరకు వెళ్లిన పెళ్లి ఆగిపోవడమే. పలాశ్ ముచ్చల్ తో తన పెళ్లి రద్దయినట్టు తాజాగా స్మృతి మంధాన ఓ పోస్ట్ పెట్టింది. దీంతో గత రెండు వారాల నుండి జరుగుతున్న రూమర్లకు తెరదించేసి, ఆరు సంవత్సరాల ప్రేమకి ముగింపు పలికింది. గత కొద్దిరోజులుగా పలాశ ముచ్చల్,స్మృతి మంధాన వివాహంపై అనేక పుకార్లు వినిపించాయి. ఈ పుకార్లకు తెరదించి డిసెంబర్ 7 ఆదివారం తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో తన పెళ్లి రద్దయినట్టు ఒక ప్రకటన చేసింది. అయితే పెళ్లి రద్దు అయినట్టు తెలిపినప్పటికీ వీరి పెళ్లి ఆగిపోవడానికి కారణం ఏంటి? అనే విషయం మాత్రం ఇప్పటికీ అభిమానులకు మిస్టరీగానే మిగిలిపోయింది. మరి స్మృతి మంధాన పెళ్లి రద్దు కావడంతో పలాశ్ తో పరిచయం, ప్రేమ,పెళ్లి, బ్రేకప్ ఇలా ఎన్నో విషయాలు వైరల్ గా మారాయి. ఈ జంట మొదటిసారి 2019లో ఒకరితో ఒకరికి పరిచయం ఏర్పడి డేటింగ్ ప్రారంభించారు. అప్పటికే స్మృతి మంధాన క్రికెట్లో రాణిస్తుంది. పలాశ్ కి సంబంధించిన ఇన్స్టాగ్రామ్ పోస్టులను చూస్తే ఈ జంట ప్రతి సంవత్సరం తమ లవ్ యానివర్సరీ బర్త్డే వేడుకలను జరుపుకున్న ఫోటోలు కనిపిస్తాయి. 2023 అయితే మొదట్లో వీరి మధ్య బంధం గురించి ఎవరికి తెలియకపోయినప్పటికీ.. చిఖఒ ఫ్రాంచైజీలో ట్రోఫీని అందుకున్న తర్వాత పలాశ్ , స్మృతి చిఖఒ ట్రోఫీతో కలిసి ఫోజులు ఇచ్చిన ఫోటో వైరల్ గా మారడంతో వీరిద్దరి బంధం గురించి చాలా వార్తలు వినిపించాయి.ఐదు సంవత్సరాల వార్షికోత్సవం గత ఏడాది జూలైలో స్మృతి మంధాన , పలాశ్ ముచ్చల్ లు ఇద్దరు కలిసి కేక్ కట్ చేస్తూ తమ బంధం మొదలై ఐదు సంవత్సరాలు పూర్తయిందని తెలిపారు. దీంతో వీరి రిలేషన్ గురించి మరిన్ని వార్తలు వినిపించాయి నవంబర్ 2025 భారత మహిళా క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా పై విజయం సాధించి నాఆవ ప్రపంచ కప్ ను అందుకున్నారు. ఇందులో స్మృతి మంధాన అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. ఇక ఇదే సమయంలో స్మృతి మంధాన, పలాశ్ ఇద్దరూ ట్రోఫీ పట్టుకొని ఉన్న ఫోటోని సోషల్ మీడియాలో షేర్ చేశారు. నవంబర్ 21 న ఆజ పాటిల్ స్టేడియంలో



పలాశ్ , స్మృతి మంధానాల కొంతమంది స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య అధికారికంగా నిశ్చితార్థం చేసుకున్నారు. నవంబర్ 23, 2025 నవంబర్ 23,2025న వీరి పెళ్లి వేడుక ప్రారంభమైంది.కానీ అదే సమయంలో స్మృతి తండ్రి హాస్పిటల్ పాలయ్యాడు. స్మృతి, పలాశ్ ఎంగేజ్మెంట్, సంగీత్,మెహందీ ల ఎన్నో వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. అంతా బాగానే ఉంది అనుకున్న సమయంలో స్మృతి మంధాన తండ్రికి హార్ట్ ఎటాక్ రావడంతో పెళ్లి వాయిదా పడింది.నవంబర్ 24 2025 స్మృతి మంధాన తండ్రికి హార్ట్ ఎటాక్ రావడంతో ఆ తర్వాత రోజే పలాశ్ ముచ్చల్ కూడా హాస్పిటల్ లో చేరారు. దాంతో పెళ్లి ఆగిపోయింది. ఆ తర్వాత స్మృతి మంధాన, పలాశ్ ముచ్చల్ ల పెళ్లి గురించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ నేపథ్యంలో పలాశ్ తరఫున బంధువులు వీరి పెళ్లి త్వరలోనే జరగబోతుందని తెలిపినప్పటికీ సోషల్ మీడియాలో ఎన్నో రూమర్లు వినిపించాయి. పైగా ఇన్స్టాగ్రామ్ నుండి ఆమె ఎంగేజ్మెంట్ కి సంబంధించిన వీడియోలు తొలగించడం, ఇటీవల కోల్గేట్ యాడ్ వీడియో షేర్ చేయగా.. అందులో తన వేలికి ఎంగేజ్మెంట్ రింగు లేకపోవడమే ఈ అనుమానాలకు కారణమైంది. డిసెంబర్ 7, 2025 కానీ ఫైనల్ గా స్మృతి మంధాన.. తన పెళ్లి రద్దయిందని అధికారికంగా తెలిపింది. అలా ఆరు సంవత్సరాల వీరి ప్రేమ ఏడడుగులు వేయకుండానే ఆగిపోయింది.

# లెక్చరర్ తో హీరోయిన్ స్టోరీ.. ఎగ్జామ్ పేపర్స్ లీక్

సాధారణంగా సినిమా ప్రమోషన్స్ లో నటీనటులు తమ పాత్రల గురించి లేదా షూటింగ్ విశేషాల గురించి చెబుతుంటారు. కానీ కొన్నిసార్లు ఫ్లోలో నోరు జారి లేదా కావాలనే బోల్డ్ గా మాట్లాడి సంచలనం సృష్టిస్తుంటారు. లేటెస్ట్ గా హీరోయిన్ రాశీ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్కేఎన్ నిర్మించిన 'త్రీ రోజెస్' సీజన్ 2 వెబ్ సిరీస్ ప్రమోషన్స్ లో ఆమె పాల్గొంది. ఈషా రెబ్బా, కుషిత కల్లపులతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటున్న రాశీ, డిసెంబర్ 12న 'ఆహా'లో స్ట్రీమింగ్ కానున్న ఈ సిరీస్ కోసం ఇంటర్వ్యూలు ఇస్తూ తన పర్సనల్ లైఫ్ సీక్రెట్ ను బయటపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది. రాశీ సింగ్ తన గతం గురించి మాట్లాడుతూ.. స్కూల్ డేస్ అయిపోయాక జస్ట్ కాలేజీలో అడుగుపెట్టిన కొత్తలోనే తనకో బాయ్ ఫ్రెండ్ ఉండేవాడని చెప్పింది. అయితే ఆ వ్యక్తి మరెవరో కాదు, స్వయంగా ఆమెకు పాఠాలు చెప్పే యంగ్ లెక్చరర్ అట. అప్పుడు తన వయసు కేవలం 17 ఏళ్లు మాత్రమేనని, ఆ లెక్చరర్ కూడా అప్పుడు చాలా యంగ్ గా ఉండేవారని, ఇంకా పెళ్లి కాలేదని రాశీ తెలిపింది. స్టూడెంట్ లెక్చరర్ మధ్య ఫన్నీ థింగ్స్ నడిచిందనే విషయం ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశమైంది. అసలు ట్విస్ట్ ఏంటంటే.. అతని వల్ల రాశీ సింగ్ కు కాలేజీలో క్వశ్చన్ పేపర్లు ముందే చేతికి



వచ్చేవట. ఆయన స్పెషల్ గా తన కోసం పేపర్స్ లీక్ చేసేవారని ఆమె ఓపెన్ గానే ఒప్పుకుంది. ఇది విన్న నాఐఔ తో పాటు అక్కడున్న వారంతా షాక్ అయ్యారు. అంతేకాదు, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ లో వైవా రూమ్ లోకి వెళ్తే.. ఆ లెక్చరర్ ఆమెను ఒక్క సబ్జెక్ట్ క్వశ్చన్ కూడా అడిగేవారు కాదని, కేవలం ఒక పది నిమిషాల పాటు కూర్చుని సరదాగా కబుర్లు చెప్పుకుంటూ టైమ్ పాస్ చేసేవారని ఆమె నవ్వుతూ చెప్పింది. అయితే లెక్చరర్ తో రిలేషన్ అనగానే ఇంకేదో ఊహించుకోవద్దని, తమ మధ్య అప్పుడు ఏమీ జరగలేదని రాశీ సింగ్ క్లారిటీ ఇచ్చింది. అదొక బాండ్ అని "ఏం జరగలేదు" అని ఆమె పదే పదే చెప్పడం కొసమెరుపు. ప్రస్తుతం ఆ లెక్చరర్ కు పెళ్లయిందని, ఏంటంటే ఇప్పటికీ ఆయన తనను ఇన్ స్టాగ్రామ్ లో ఫాలో అవుతుంటారని చెప్పింది.



# డీసెంట్ ఓపెనింగ్స్ తో టాప్ 6 లో...!

బాలీవుడ్ సినిమాలకు నార్త్ ఇండియాలో ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ నమోదు కావడం లేదు, వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన స్టార్ హీరోల సినిమాలు సైతం మినిమం ఓపెనింగ్స్ రాబట్ట లేకపోవడం ఈ మధ్యకాలంలో మనం చూస్తూనే ఉన్నాం. అయితే అవే సినిమాలు ఓవర్సీస్ లో ముఖ్యంగా అమెరికా వంటి దేశాల్లో మంచి కలెక్షన్స్ రాబట్టడం, ముఖ్యంగా ఓపెనింగ్ విషయంలో సాలిడ్ నెంబర్స్ ని దక్కించుకోవడం ఈ మధ్యకాలంలో ఎక్కువగా చూస్తున్నాం. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద హృతిక్ రోషన్, ఎన్టీఆర్ హీరోలుగా నటించిన వార్ 2 సినిమా డిజాస్టర్ గా నిలిచింది. కానీ ఓవర్సీస్ మార్కెట్లో మొదటి రోజే ఏకంగా 2.42 మిలియన్ డాలర్ల కలెక్షన్స్ రాబట్టి 2025 టాప్ చిత్రంగా నిలిచింది. ఆ తర్వాత వచ్చిన కలెక్షన్స్ విషయాన్ని పక్కన పెడితే ఓపెనింగ్ విషయంలో వార్ 2 సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిందని బాక్సాఫీస్ వర్గాల వారు మాట్లాడుతున్నారు. ఇంకా సల్మాన్ ఖాన్ సికిందర్ సినిమా కూడా ఓవర్సీస్ లో ఓపెనింగ్ డే అత్యధిక కలెక్షన్స్ ని రాబట్టడం ద్వారా డీసెంట్ నెంబర్స్ ని నమోదు చేయగలిగింది. తాజాగా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన రణవీర్ సింగ్ దురంధర్ సినిమా విషయంలో అదే జరిగింది. సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది, కొందరు బాహాటంగానే సినిమాలో యాక్షన్ సన్నివేశాలు ఎక్కువ అయ్యాయి అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు సినిమా నిడివి ఎక్కువగా ఉంది అంటూ విమర్శలు చేస్తున్నారు. సినిమాకు నెగిటివ్ రివ్యూ లతో పాటు కొందరు పాజిటివ్ రివ్యూలు కూడా ఇస్తున్నారు. ఈ స్పై థ్రిల్లర్ విషయంలో రకరకాల ప్రచారం జరిగింది అయినా కూడా మొదటి రోజు ఓవర్సీస్ మార్కెట్ వద్ద సాలిడ్ కలెక్షన్స్ నమోదు చేసి టాప్ 10 లో చేరింది. ఈ సంవత్సరం అత్యధిక డే 1 కలెక్షన్స్ నమోదు చేసిన సినిమాల జాబితాలో ఈ సినిమా నిలవడంతో పాటు డిస్ట్రిబ్యూటర్లకు ఊరట కలిగించే నెంబర్స్ ని నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం సినిమాకు సంబంధించి కలెక్షన్స్ నిలకడగా వస్తున్నట్లు బాక్సాఫీస్ వర్గాల ద్వారా సమాచారం అందుతుంది. రణవీర్ సింగ్ హీరోగా.. రణవీర్ సింగ్ దూరంధర్ సినిమా మొదటి రోజు ఓవర్సీస్ మార్కెట్లో దాదాపుగా 8 లక్షల డాలర్లను రాబట్టింది. ఇప్పటికే ఆ నెంబర్ మిలియన్ మార్క్ క్రాస్ చేసింది. ఈ సంవత్సరం బాలీవుడ్ సినిమాల్లో మిలియన్ మార్క్ కలెక్షన్స్ క్రాస్ చేసిన సినిమాలు చాలా తక్కువగా ఉన్నాయి, అందులో ఈ సినిమా నిలబడడం విశేషం. ఇక ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఇప్పటికే 100 కోట్ల రూపాయల క్లబ్ లో చేరింది. మొదటి మూడు రోజుల్లోనే ఈ సినిమా ఏకంగా 103 కోట్లను రాబట్టిందని బాలీవుడ్ బాక్సాఫీస్ వర్గాల ద్వారా సమాచారం అందుతుంది. మొదటి రోజు 28 కోట్ల రూపాయలను కలెక్ట్ చేసిన ఈ సినిమా మూడవ రోజు అంటే ఆదివారం ఏకంగా 43 కోట్ల రూపాయలను రాబట్టిందని తెలుస్తోంది. నేటి నుండి ఈ సినిమా పరిస్థితి ఎలా ఉంటుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చస్తున్నారు. వీక్ డేస్ లో కూడా సినిమా ఆడితే తప్పకుండా ఈ సినిమా హిట్ చిత్రాల జాబితాలో చేరడం ఖాయం. బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కలెక్షన్స్... రణవీర్ సింగ్ కెరియర్ లోనే అత్యంత ఖరీదైన సినిమాగా ఈ సినిమాను మొదటి నుండి ప్రచారం చేస్తూ వచ్చారు. ఆదిత్యధర్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు మొదట ఒక సైనికుడి జీవిత చరిత్ర అంటూ ప్రచారం జరిగింది, కానీ దర్శకుడు ఆదిత్య ధర్ అవన్నీ పుకార్లే అని.. ఎవరి జీవిత చరిత్ర ఆధారంగానూ ఈ సినిమా తీయడం లేదని క్లారిటీ ఇచ్చాడు. దాంతో సినిమా గురించి చర్చ మొదలైంది. ఆయన ఇది బయోపిక్ కాదు అంటూ చెప్పినప్పటికీ సదరు వ్యక్తికి సంబంధించిన కొన్ని విషయాలను ఈ సినిమాలో చూపించే అవకాశం ఉందని ఆయన ఫ్యామిలీ మెంబర్స్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సినిమా చూసిన తర్వాత ఈ మధ్యకాలంలో వచ్చిన స్పై థ్రిల్లర్ లకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమా ఉందంటూ ఆ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు కామెంట్ చేస్తున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**